

యాదగిరిగుట్ట ప్రభాతవార్త : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి, శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా కొనసా గుతున్నాయి.

16లో

**మత్స్యావతారం,శేషవాహనంపై విహరించిన స్వామి అమ్మవార్లు**


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 21, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


# వామ్మో వేడి

## సుర్రు మంటున్న సూరీడు



- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- పెరిగిన విద్యుత్ వినియోగం
- ఏసీలు, కూలర్లు ఉపయోగిస్తున్న జనం
- తగ్గుతున్న భూగర్భ జలం
- శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ

2లో

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : మహాశివరాత్రి పర్వదినంతో చలికాలం ముగిసింది. ఆ తర్వాత రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 10 గంటల నుండి ఎండ వేడిమి పెరుగుతుంది. మధ్యా హ్నానికి సూర్యుడు సుర్రు మంటున్నాడు. గృహాల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ప్రజలు వాడుతున్నారు. మూలన ఉన్న కూలర్లు, ఏసీలు బయటికి తీస్తున్నారు. ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుంటే రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటినుండే జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గృహాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. ఇంతకుముందు వేడినీళ్లతో స్నానం చేసిన ప్రజలు ప్రస్తుతము చల్ల నీళ్లతో స్నానాలు చేస్తున్నారు.

# ఫార్మా ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలుడు

- విధుల్లోనే సజీవదహనమైన కెమిస్ట్ ధార పవన్
- రిలీవర్ రాక అదనపు షిఫ్ట్..
- కెమికల్ రియాక్షన్‌తో డ్రమ్ము పేలుడు
- భద్రతా లోపాలపై అనుమానాలు

2లో



భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త: భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామ పరిధిలోని వీజే సాయి ఫార్మా కంపెనీలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఘోర అగ్నిప్రమాదం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. రియాక్టర్‌లోకి కెమికల్ లోడ్ చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా జరిగిన పేలుడులో కెమిస్ట్ ధార పవన్ (35) సజీవదహనమయ్యాడు. విధుల్లోనే జరిగిన ఈ విషాద ఘటన కార్మిక వర్గాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.

# చేనేత..కన్నీళ్ల కలబోత

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: చేనేత మగ్గం చప్పుళ్లు ఇప్పుడు నేతన్నల కన్నీటి స్వరాలుగా మారుతున్నాయి. ఎన్నో ఆశలతో ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న చేనేత కార్మికులకు మాఫీ నిధులు పూర్తిస్థాయిలో అందకపోవడం, నేతన్న పొదుపు పథకం నిలిచిపోవడం, వితంతు పెన్షన్లు సంవత్సరాలుగా రాకపోవడం వారి జీవనోపాధిని సంక్షోభంలోకి నెట్టింది. అరిగిన కాళ్లు, అలసిన చేతులతో జీవన పోరాటం సాగిస్తున్న నేతన్నలకు భవిష్యత్తు అంధకారంగా కనిపిస్తోంది. ఏళ్ల తరబడి నిలిచిన వితంతు పెన్షన్లు చేనేత కార్మికులు మరణించిన తరువాత వారి కుటుంబాలకు అందాల్సిన వితంతు పెన్షన్లు సంవత్సరాలుగా నిలిచిపోయినట్లు బాధిత కుటుంబాలు వాపోతున్నాయి. కుటుంబానికి ప్రధాన ఆధారం కోల్పోయిన మహిళలు పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, ఇప్పటికీ ఫలితం లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. దీంతో అనేక కుటుంబాలు అప్పుల బారిన పడి, జీవనోపాధి కోసం కూలీ పనులకు వెళ్తున్నాయి.

- ఎదురుచూపులకు ఏళ్లు.. అరిగిన కాళ్లు
- అందని చేనేత మాఫీ నిధులు.. ధీమా ఇవ్వని బీమా
- మున్సిపాలిటీలకే పరిమితమైన మాఫీ నిధులు
- పది నెలలుగా ఆగిన నేతన్న పొదుపు పథకం నిధులు
- మార్కెట్లోకి నకిలీ చీరలు..
- ఆదరణ కోల్పోతున్న చేనేత సంఘాలు
- తొలగని చేనేత కార్మికుల కన్నీళ్లు
- మాఫీ లేదు.. పొదుపు లేదు.. పెన్షన్ లేదు..
- నేతన్న జీవితాలు అస్తవ్యస్తం

2లో



# సుర్రు మంటున్న సూరీడు

**పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**

**పెరిగిన విద్యుత్ వినియోగం**

**ఏసీలు, కూలర్లు ఉపయోగిస్తున్న జనం**

**తగ్గుతున్న భూగర్భ జలం**

**శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** మహాశివరాత్రి పర్వదినంతో చలికాలం ముగిసింది. ఆ తర్వాత రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 10 గంటల నుండి ఎండ వేడిమి పెరుగుతుంది. మధ్యాహ్నానికి సూర్యుడు సుర్రుమంటున్నాడు. గృహాల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ప్రజలు వాడుతున్నారు. మూలన ఉన్న కూలర్లు, ఏసీలు బయటికి తీస్తున్నారు. ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుంటే రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటినుండే జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గృహాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. ఇంతకుముందు వేడినీళ్లతో స్నానం చేసిన ప్రజలు ప్రస్తుతము చల్ల నీళ్లతో స్నానాలు చేస్తున్నారు. రాత్రి వేళల్లో కొంతమేరకు చలిగా ఉంటున్నప్పటికీ ఉదయం వేళల్లో మాత్రం ఎండ మండిపోతుంది. చలికాలంలో విద్యుత్ వినియోగము అంతంతమాత్రంగానే జరగగా ప్రస్తుతము విద్యుత్ మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. ప్రభుత్వము 200 యూనిట్లు లోపు విద్యుత్తు వినియోగించుకున్న వారికి జీరో బిల్లులు వస్తున్న సంగతి తెలిసిందే. ఎండలు మండుతుండడంతో జీరో బిల్లులకు పరిమితమైన విద్యుత్ వినియోగదారులు అధిక విద్యుత్తు వాడి బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మరింత పెరిగి విద్యుత్తు వినియోగం కూడా అధికమవుతుంది. ఈ సంవత్సరం వర్షాలు కూడా అధికంగా పడ్డాయి. చలి తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. కొద్ది రోజులు మంచు దుప్పటి కప్పుకొని చలికాలంలో వాహనాల రాకపోకలకు అది కూడా కలిగింది. ఈ సంవత్సరం ఎండలు కూడా ఎక్కువగానే ఉంటాయని ప్రతి ఒక్కరు భావిస్తున్నారు. అధిక వర్షాలు కురిసినందున ఎండలు తక్కువగానే ఉంటాయని అనుకున్నప్పటికీ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే భూగర్భ జలం తగ్గుతూ వస్తుంది. గుర్తించిన అధికారులు నీటి సంరక్షణ చర్యలు కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. వ్యర్థపు నీరు వృధాగా పోకుండా ఉపాధి పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణము కొనసాగుతుంది. నీటి పొదుపుపై, సంరక్షణపై అవగాహన కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఈ వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా ముందస్తు చర్యలను చేపట్టారు. ఉపాధి సిబ్బంది గుర్తించిన ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణము కొనసాగుతుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో శీతల పానీయాలకు గిరాకి పెరిగింది. జ్యూస్ షాపులో గ్రామాల్లో, మండల కేంద్రాల్లో, పట్టణాలలో కొత్తగా వెలుస్తున్నాయి. కొంతకాలంగా మూల పడ్డ జ్యూస్ దుకాణాలు తిరిగి తెరుస్తూ వివిధ రకాల జ్యూస్ అమ్ముతున్నారు. ఎండకు దాహాన్ని తీర్చుకునేందుకు ప్రజలు పండ్ల రసాలు తాగుతున్నారు. ఇదే అదునుగా చేసుకొని జ్యూస్ దుకాణాల యజమానులు ధరలను పెంచారు. అయినప్పటికీ జనం వెనకాడడం లేదు. ప్రధాన రహదారుల పక్కన కూడా పండ్ల రసాల దుకాణాలు దర్శనమిస్తున్నాయి. చలి కారణంగా రాత్రి వేళల్లో ప్రయాణించని జనం ప్రస్తుతం చలి తీవ్రత తగ్గడంతో రాత్రి సమయాల్లో ప్రయాణాలు చేస్తున్నారు. డే టైం ఎక్కువగానే ఉంటుంది. సాయంత్రం ఆరు గంటల తర్వాతే చీకటి పడుతుంది. పొద్దు నిలుస్తుంది. ఈ వేసవిలో వ్యవసాయరంగం విద్యుత్ వినియోగం తగ్గి గృహ రంగం విద్యుత్ వినియోగం పెరగనుంది. గృహాల్లో ఇంతవరకు జనం ఫ్రిజ్లు అంతగా ఉపయోగించలేదు. ఇక ఫ్రిజ్ లు కూడా ఉపయోగించనున్నారు. కొందరు కొత్త కూలర్లు, ఫ్రిజ్లు కొనుగోలు చేస్తున్నారు. సీజన్ ప్రారంభం కావడంతో వాటికి కూడా గిరాకి పెరిగింది. చలికాలంలో వెచ్చదనాన్ని కోరుకున్న జనం ఎండాకాలంలో చల్లదనాన్ని కోరుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ సంవత్సరం వేసవిలో ఎండలు మండే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. వేసవిలో ఎండ దెబ్బ సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులు, డాక్టర్లు సూచిస్తున్నారు. ఈ వేసవిలో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతాయి. పనుల వద్ద కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు వైద్య సిబ్బంది ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు పలు సూచనలు కూడా చేస్తున్నారు. ఎండ తీవ్రత పెరగకముందే ఉపాధి కూలీలు పనులు పూర్తి చేసుకొని ఇంటి ముఖం పడుతున్నారు. ఎండ తీవ్రతను తట్టుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# ఫార్మా ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలుడు

**విధుల్లోనే సజీవదహనమైన కెమిస్ట్ ధార పవన్**

**రిలీవర్ రాక అదనపు షిఫ్ట్..**

**కెమికల్ రియాక్షన్‌తో డ్రమ్ము పేలుడు**

**భద్రతా లోపాలపై అనుమానాలు**

**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామ పరిధిలోని వీజే సాయి ఫార్మా కంపెనీలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఘోర అగ్నిప్రమాదం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. రియాక్టర్‌లోకి కెమికల్ లోడ్ చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా జరిగిన పేలుడులో కెమిస్ట్ ధార పవన్ (35) సజీవదహనమయ్యాడు. విధుల్లోనే జరిగిన ఈ విషాద ఘటన కార్మిక వర్గాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఖమ్మం జిల్లా కూసమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన ధార పవన్ గత ఎనిమిది నెలలుగా వీజే సాయి ఫార్మా కంపెనీలో కెమిస్ట్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం షిఫ్ట్ మారే సమయంలో రిలీవర్ రాకపోవడంతో అదనంగా విధుల్లో కొనసాగాడు. మధ్యాహ్నం సుమారు 2:20 గంటల సమయంలో కెమికల్ డ్రమ్ముల నుంచి రియాక్టర్‌లోకి సాల్వెంట్ నింపుతున్న క్రమంలో ఒక్కసారిగా కెమికల్ రియాక్షన్ జరిగి డ్రమ్ము పేలింది. భారీ శబ్దంతో మంటలు ఎగిసిపడటంతో పవన్ తప్పించుకునే అవకాశం లేక అక్కడికక్కడే మంటల్లో చిక్కుకున్నాడు. కొద్ది నిమిషాల్లోనే మంటలు తీవ్రరూపం దాల్చడంతో పవన్ పూర్తిగా దహనమయ్యాడు. సహోద్యోగుల కళ్లముందే ఘట నప్రమాద సమయంలో విధుల్లో ఉన్న కృష్ణస్వామి పేలుడు శబ్దం విని వెంటనే కిందికి పరుగెత్తి వచ్చాడు. ప్లాంట్ ఇన్‌చార్జ్ శివనారాయణతో కలిసి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా, అప్పటికే పరిస్థితి విషమించిపోయింది. రియాక్టర్ ప్రాంతం పూర్తిగా మంటల్లో కప్పుకుపోవడంతో పవన్‌ను రక్షించలేకపోయారు.

**సంఘటనా స్థలంలో అధికారుల పరిశీలన...**

సమాచారం అందుకున్న వెంటనే శేఖర్ రెడ్డి, ఆర్డీవో, చౌటుప్పల్ రాములు, సీఐ, చౌటుప్పల్ భాస్కర్ రెడ్డి, ఎస్సై, పోచంపల్లి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి ఎందర్యాప్తు ప్రారంభించారు.

**భద్రతా ప్రమాణాలపై సందేహాలు..**

ఈ ఘటనతో ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాల అమలుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రియాక్టర్ ఆపరేషన్ సమయంలో అవసరమైన సేఫ్టీ గేర్, ఫైర్ అలారం వ్యవస్థ సక్రమంగా పనిచేశాయా? ఎమర్జెన్సీ స్పందనలో ఆలస్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు విచారణ చేస్తున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణమా అనే అంశంపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది.

**కుటుంబంలో విషాదం..**

ధార పవన్‌కు భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఆయనే ప్రధాన ఆధారం. ఒక్కసారిగా కుటుంబం ఆర్థిక, మానసిక సంక్షోభంలో పడిపోయింది. బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని బంధువులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల్లో భయాందోళ నఇటీవల ఫార్మా కంపెనీల్లో వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఈ ఘటన మరింత ఆందోళన కలిగిస్తోంది. భద్రతా ప్రమాణాల కఠిన అమలు, రెగ్యులర్ సేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# చేనేత.. కన్నీళ్ల కలబోత

**ఎదురుచూపులకు ఏళ్లు.. అరిగిన కాళ్లు**

**అందని చేనేత మాఫీ నిధులు.. ధీమా ఇవ్వని బీమా**

**మున్సిపాలిటీలకే పరిమితమైన మాఫీ నిధులు**

**పది నెలలుగా ఆగిన నేతన్న పొదుపు పథకం నిధులు**

**మార్కెట్లోకి నకిలీ చీరలు.. ఆదరణ కోల్పోతున్న చేనేత సంఘాలు**

**తొలగని చేనేత కార్మికుల కన్నీళ్లు**

**మాఫీ లేదు.. పొదుపు లేదు.. పెన్షన్ లేదు..**

**నేతన్న జీవితాలు అస్తవ్యస్తం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** చేనేత మగ్గం చప్పుళ్లు ఇప్పుడు నేతన్నల కన్నీటి స్వరాలుగా మారుతున్నాయి. ఎన్నో ఆశలతో ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న చేనేత కార్మికులకు మాఫీ నిధులు పూర్తిస్థాయిలో అందకపోవడం, నేతన్న పొదుపు పథకం నిలిచిపోవడం, వితంతు పెన్షన్లు సంవత్సరాలుగా రాకపోవడం వారి జీవనోపాధిని సంక్షోభంలోకి నెట్టింది. అరిగిన కాళ్లు, అలసిన చేతులతో జీవన పోరాటం సాగిస్తున్న నేతన్నలకు భవిష్యత్తు అంధకారంగా కనిపిస్తోంది. ఏళ్ల తరబడి నిలిచిన వితంతు పెన్షన్లు చేనేత కార్మికులు మరణించిన తరువాత వారి కుటుంబాలకు అందాల్సిన వితంతు పెన్షన్లు సంవత్సరాలుగా నిలిచిపోయినట్లు బాధిత కుటుంబాలు వాపోతున్నాయి. కుటుంబానికి ప్రధాన ఆధారం కోల్పోయిన మహిళలు పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, ఇప్పటికీ ఫలితం లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. దీంతో అనేక కుటుంబాలు అప్పుల బారిన పడి, జీవనోపాధి కోసం కూలీ పనులకు వెళ్తున్నాయి.

**మున్సిపాలిటీలకే పరిమితమైన చేనేత మాఫీ...**

ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణ మాఫీ పథకం అమలులో తీవ్ర అసమానతలు కనిపిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నేతన్నలకు మాత్రమే మాఫీ వర్తిస్తుండగా, గ్రామీణ ప్రాంతాల్లోని చేనేత కార్మికులు ఈ పథకం నుంచి దూరమవుతున్నారు. దీంతో గ్రామాల్లోని నేతన్నలు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 48 చేనేత సహకార సంఘాలు ఉండగా వాటి పరిధిలో 13,503 మంది సభ్యులు కొనసాగుతున్నారు. ఇందులో 7591 చేనేత మొగ్గాలు ,2240 పవర్లు మోగ్గాలు నిర్వహిస్తున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నేతన్న పొదుపు పథక కింద 10790 మంది చేనేత కార్మికులు జిల్లాలో నమోదయ్యారు .ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత సంవత్సరం ఏప్రిల్ లో కార్మికుల సంక్షేమానికి శ్రీకారం చుట్టింది .నెలకు రెండు కోట్ల 17 లక్షల రూపాయలు కార్మికుల ఖాతాలో జమ చేయాల్సిండగా కేవలం రెండు నెలలకు సంబంధించిన రూ.4. 34 కోట్ల నిధులను మాత్రమే విడుదల చేసి గత పది నెలలుగా నయా పైసా విడుదల కునోచుకోవడం లేదు .ఇది ఇలా ఉండగా గత సంవత్సరం మార్చి 9న ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం చేనేత కార్మికులు లక్ష రూపాయలు లోపు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తూ జీవో నెంబర్ 56 విడుదల చేసి ఏడాది కావస్తున్న నేటికీ సగం మంది కార్మికుల ఖాతాల్లో మాత్రమే జమ అయ్యాయి. అది కూడా మున్సిపాలిటీ పరిధిలోని కార్మికుల ఖాతాలో మాత్రం జమ అయినట్లు తెలుస్తుంది .జిల్లాలో 19.25 కోట్లు విడుదల చేయాల్సిందిగా కేవలం 9.62 కోట్లు మాత్రమే కార్మికుల ఖాతాలో జమ చేసినట్లు అధికారులు రికార్డులు వెల్లడిస్తున్నాయి.

**పది నెలలుగా నిలిచిపోయిన నేతన్న పొదుపు పథకం...**

చేనేత కార్మికుల భవిష్యత్తు భద్రత కోసం అమలు చేస్తున్న నేతన్న పొదుపు పథకం నిధులు పది నెలలుగా విడుదల కాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పథకం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే నిధులు అందకపోవడం వారి ఆర్థిక పరిస్థితిని మరింత దెబ్బతీస్తోంది.

**బీమా ఉన్నా భరోసా లేదు...**

చేనేత కార్మికుల కోసం అమలు చేస్తున్న బీమా పథకాలు కూడా సరైన భరోసా ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు, అనారోగ్య సమయంలో బీమా సాయం ఆలస్యంగా అందడం లేదా పూర్తిగా అందకపోవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో జిల్లాలో బీమా పథకం ఉండి ప్రయోజనం పొందలేని పరిస్థితి నెలకొన్నది. ఆగస్టు 4 ,2024న చేనేత కార్మికులకు బీమా పరిహారం పొందడానికి వయసు సడలింపు నిబంధనను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**మార్కెట్లో నకిలీ చీరల విజృంభణ...**

చేనేత రంగానికి నకిలీ చీరలు పెద్ద ముప్పుగా మారాయి. మెషీన్‌తో తయారు చేసిన చీరలను చేనేత పేరుతో విక్రయించడం వల్ల అసలు నేతన్నల ఉత్పత్తులకు డిమాండ్ తగ్గుతోంది. దీంతో చేనేత సంఘాలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటూ, నిలదొక్కుకునే పరిస్థితి లేకుండా పోతున్నాయి.

**ఆదరణ కోల్పోతున్న చేనేత సంఘాలు...**

ఒకప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన చేనేత సంఘాలు ఇప్పుడు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయి. ఆర్డర్లు తగ్గిపోవడం, నిధులు అందకపోవడం, మార్కెట్ సమస్యలు వంటి కారణాలతో వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదంలో ఉన్నాయి.

**అరిగిన కాళ్లు.. ఆగని ఎదురు చూపులు..**

రోజంతా మగ్గం ముందు కూర్చొని పనిచేసే నేతన్నలు శారీరకంగా, ఆర్థికంగా క్షీణిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నా, పరిస్థితుల్లో మార్పు లేకపోవడంతో వారి కన్నీళ్లు ఆగడం లేదు. గుండాల మండలంలో శ్రీపతి రంగయ్య, దుడక అంజయ్య ,శ్రీపతి యాదగిరి, నోముల రామస్వామి, దోర్నం సత్తయ్య, నోముల సోమయ్య, బిర్రు ఎల్లప్పలతోపాటు మరో ఐదుగురు చేనేత కార్మికులు చనిపోయి ఏళ్ల గడిచిపోతున్న వారిపై ఆధారపడి జీవన పోరాటం సాగిస్తున్న వితంతు మహిళలు నిత్యం పెన్షన్ మంజూరి కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగెల తిరుగుతున్న వారి గోస పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇదే పరిస్థితి జిల్లాలో 42 సహకార సంఘాల పరిధిలో నెలకొన్నది.

**మాఫీ నిధులను తక్షణమే కార్మికుల ఖాతాలో జమ చేయాలి..**

**దుడక ఉప్పలయ్య గుండాల చేనేత సహకార సంఘం చైర్మన్**

చేనేత కార్మికులకు ప్రకటించిన మాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలని, నిలిచిపోయిన పొదుపు పథకం, పెన్షన్లు పునరుద్ధరించాలని గుండాల చేనేత సహకార సంఘం చైర్మన్ దుడక ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిలీ చీరలపై కఠిన చర్యలు తీసుకుని, చేనేత ఉత్పత్తులకు మార్కెట్ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
సాహిత్యం, సామాజిక సేవ, సాంస్కృతిక, కళారంగం తదితర విభాగాల్లో విశిష్ట కృషి చేసినవారికి శ్రీ పరాభవ నామ ఉగాది పురస్కారాలు అంద జేయనున్నట్లు విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఉగాది పురస్కారాల కోసం ఈసారి కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సాహిత్యం, సామాజిక సేవ, సాంస్కృతిక, కళారంగాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నవారికి, ఏదైనా ఒక రంగంలో సుదీర్ఘకాలంగా సేవలందించిన వారికి జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు తమ పూర్తి వివరాలు మార్చి 1వ తేదీ లోపు 9010324446 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలని పేర్కొన్నారు. జ్యూరీ కమిటీ ఎంపిక చేసిన అవార్డు గ్రహీతలకు చరవాణి ద్వారా సమాచారం అందజేస్తామని తెలిపారు. మార్చి మూడవ వారంలో హైదరాబాద్‌లో పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు ఆందోజు నాగభూషణం, సమన్వయకర్తలు గడ్డం సత్యనారాయణ, కూరెళ్ల నర్సింహాచారి, గోపగోని శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు దుర్మరణం...

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 20**



నాగార్జున సాగర్ సమీపం లోని బుద్ధవనం సమీపంలోని ముత్యాలమ్మ గుడి అవతల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నాగరాజు (35)అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం పర్యాటక శాఖ లో పనిచేస్తున్న నాగరాజు, భోజన విరామంలో ఎర్ర చెరువు తండాలో ఉన్న తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని నాగరాజు తన బైక్ పై వెళ్తుండగా బుద్ధవనం సమీపంలోని ముత్యాలమ్మ గుడి దాటిన తర్వాత బైక్ అదుపు తప్పడం అదే క్రమంలో బైక్ వేగంగా వెళ్లి పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టిందని ఈ ప్రమాద తీవ్రతకు నాగరాజు పొట్ట భాగం రాయికి బలంగా తగలడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని అన్నారు. ఘటనకు సంబంధించి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ముత్తయ్య తెలిపారు . ఇదే ప్రాంతంలో తరచూ అనేక ప్రమాదాలు జరిగిన విషయాన్ని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. వరుస ప్రమాదాలతో ఈ ప్రాంతంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యం

### వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** రానున్న వేసవిలో గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా ఇంటింటికీ తాగునీరు (సాగర్ నీళ్లు) అందించాలనే లక్ష్యంతో చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. చిన్నకాపర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా నీరు సరఫరా చేయాలనే ఉద్దేశంతో పైప్‌లైన్ మరమ్మతు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీకి వెళ్లే దారిలో ఉన్న ప్రధాన పైప్‌లైన్లను సరిచేసి, 8వ వార్డులో రెండు గేట్‌వాల్వులు, 9వ వార్డులో ఒక గేట్ వాల్వును నూతనంగా ఏర్పాటు చేశారు. దీంతో నీటి పంపిణీ సక్రమంగా జరుగు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామంలో జరుగు తున్న పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మార్చి 1వ తేదీ లోపు ప్రతి ఇంటికి తాగునీరు అందేలా పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ మెన్ కృష్ణ,హెచ్చు యల్లయ్య, సామాజిక కార్యకర్త పొలిమేర దశరథ పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు ముగిసిన తొలి విడత శిక్షణ తరగతులు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదిక భవనంలో ఫిబ్రవరి 16న ప్రారంభమైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి.మండలంలోని తొమ్మిది గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న వార్డు సభ్యులకు గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మీ తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొం దించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై శిక్షకుడు యూసుఫ్ సభ్యులకు వివరించినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు సూచించారు. అనంతరం శిక్షణ పొందిన వార్డు సభ్యులకు శిక్షణ పత్రాలను అందించారు. శిక్షణ తీసుకున్న వార్డు సభ్యులు అధికారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల కోటేశ్, ప్రజాప్రతినిధులు, నూతన వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు

**మఠంపల్లి. ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**



మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన ఇరిగేల వినోద్ రెడ్డి కనబడుటలేదని కుటుంబ సభ్యులు శుక్రవారం మఠంపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు మఠంపల్లి ఎస్సై బాబు తెలిపారు. కోదాడలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడని గత నాలుగు రోజులుగా ఫోన్ స్విచ్ ఆఫ్ అయినదని తెలిసినవారు బంధువుల ఇళ్లలో వెతికిన కనబడలేదని తండ్రి వెంకటపతి రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఫోటోలోని వ్యక్తి కనిపిస్తే మఠంపల్లి పోలీస్ స్టేషన్ కు తెలపాలని ఎస్ఐ తెలిపారు.

## బి.సి. సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్.డి.ఓ.ఆఫీస్ ఎదుట ధర్నా

### పెండింగ్ లో ఉన్నటువంటి 8500 కోట్లు స్కాలర్షిప్లను, ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలి



**దేవరకొండ, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ముందు ఎంపీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య గారి పిలుపుమేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే 8500 కోట్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో విద్యార్థులకు కావలసినటువంటి పెండింగ్ స్కాలర్షిప్ల కాస్మోటిక్ చార్జీలు, పాకెట్ మనీ తక్షణమే విడుదల చేసే విధంగా ప్రాణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చల్లేటి భాస్కరాచారి, రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేశ్వర్లు, గణేష్,వెంకట యాదవ్, వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని మస్జీదులో శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులకు మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నమాజ్ అనంతరం ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లిం సోదరులకు ఆయన ఖర్జూర, పలు రకాల పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విడి పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ నెల ప్రారంభో త్సవం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, బొడిగె బక్కశెట్టి, యాదయ్య, మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్, ముస్లిం సోదరులు మొహమ్మద్ అఫ్జల్, గాలిబ్, అసద్ అలీ వాజీద్, గాలిబ్ బాబా, మదార్, యూసుఫ్, గోరే తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**పెద్ద అడిశర్ల పల్లి, 20 ఫిబ్రవరి ప్రభాతవార్త:**
పెద్ద అడిశర్లపల్లి మండల పరిధిలోని దుగ్యాల గ్రామపంచాయతీ లో గల ఆదర్శ పాఠశాల, కళాశాలలో శుక్రవారం నాడు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను జూనియర్ ఇంటర్ విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. జూనియర్ ఇంటర్ విద్యార్థులు వివిధ రకాల గేమ్స్ ను సీనియర్ విద్యార్థులకు నిర్వహించడమైనది.ఈ సమావేశంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి,ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నకిరేకంటి శ్రీనయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ విజయభాస్కర్, కొల్లి సురేష్, పాఠశాల పిడి మల్లేష్, బచ్చనబోయిన శివ, వెంకటరమణ, పొట్టి నగేష్, పిల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

## జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

**నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

: ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు నిఘా నీడలో నిర్వహిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్ వెల్లడించారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డి ఐ ఈ ఓ భానునాయక్ అధ్యక్షతన నిర్వహించిన సిఎస్డివోల ఓరియంటేషన్ ప్రోగ్రాం లో పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది పరీక్షలకు గత మూడు నెలలుగా విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు .ప్రతి కళాశాలలో అధ్యయన తరగతులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాలలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యార్థులు ఎప్పుడు కూడా అసౌకర్యానికి గురికాకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరెంటెంట్ డిపార్ట్మెంట్లు ఆఫీసర్ తోపాటు ప్రైవేట్ జూనియర్ కళాశాల సెంటర్లలో ఏసిఎస్లను నియమించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లావ్యాప్తంగా పరీక్షా కేంద్రాలను మానిటరింగ్ చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్ష కేంద్రాలలో ఉన్న సీసీ కెమెరాలకు అనుసంధానం చేసి హైదరాబాద్ కమిషనరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎక్కడ అవకతవకులు జరిగిన కమాండ్ కంట్రోల్ నుంచి మానిటరింగ్ చేస్తామన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా 13 ఒకేషనల్ సెంటర్లు ఏర్పాటు చేయగా అందులో మూడు ప్రత్యేక సెంటర్లు ఉన్నాయని వివరించారు. అందుకు అనుగుణంగా అనుభవం ఉన్న అధ్యాపకులను నియమించినట్టు వివరించారు. డిఐఈఓ భాను నాయక్ మాట్లాడుతూ ఈసారి పరీక్షలకు అనుభవజ్ఞులైన సీనియార్టీ అధ్యాపకులను బోర్డు నుంచే నియమించినట్లు తెలిపారు. సీఐఆర్టి ప్రకారం జాబితాలను బోర్డుకి పంపించగా రండిమైజేషన్లో అధ్యాపకులకు డ్యూటీలు వేశారని పేర్కొన్నారు. శుక్రవారం నుంచే నియమించబడిన ఉద్యోగులు వారి వారి డ్యూటీలో జాయిన్ కావాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చైర్మన్గా ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు నిరంతరం పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సీనియర్ అధ్యాపకుల బృందం ఇద్దర్ని ఫ్లయింగ్స్వాడ్ ఏర్పాటు చేశామన్నారు. సిఎస్డివోలుగా నియమింపబడిన అధ్యాపకులు పోలీస్ స్టేషన్కు వెళ్లి విధిగా పేపర్లు తీసుకురావడం పరీక్షలు పూర్తయిన తర్వాత మళ్లీ పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేయడం వారి బాధ్యత అన్నారు. ఎలాంటి అవకతవకలు జరిగిన సిఎస్డివోలు తోపాటు గదులలో మాల్ ప్రాక్టీస్ నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిసి సభ్యులు రాజమోహన్, వీడీస్ ప్రసాద్ ,బల్క్ అధికారి సీనియర్ ప్రిన్సిపల్ పెరుమల్ల యాదయ్య, సీనియర్ ప్రిన్సిపల్ విజయ నాయక్ తో పాటు ప్రిన్సిపాల్ మారం హరిప్రసాద్, మృత్యుంజయ ,లైన్స్ కార్డ్ సభ్యులు మద్దిమడుగు సైదులు,గుంటుపల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పదవ తరగతి అంతర్గత మూల్యాంకనంపై పరిశీల న

**చిలుకూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 20**

:సూర్యాపేట జిల్లాలోని చిలుకూరు మండలం పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు బేతవోలు, జెర్రిపోతుల గూడెం, ఆచార్యుల గూడెం తదితర పాఠశాలలో పదవ తరగతి అంతర్గత మూల్యాంకన ప్రక్రియను పరిశీలన బృందాలు సందర్శించి సమీక్షించాయి. పదవ తరగతి విద్యార్థుల మూల్యాంకనంలో వంద మార్కులలో సంగ్రహణాత్మక మూల్యాంకనానికి 80 మార్కులు కేటాయించగా, నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా విద్యార్థుల ప్రతిస్పందనలు, రాతపనులు, ప్రాజెక్టు పనులు, లఘు పరీక్షలకు వరుసగా ఐదు మార్కుల చొప్పున మొత్తం 20 మార్కులు కేటాయించిన విధానాన్ని బృందం పరిశీలించింది. ఈ పరిశీలన బృందంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పొదిల సైదయ్య, సబ్జెక్టు ఉపాధ్యాయులు గుండు ఆదినారాయణ, వై రవి కుమార్, పబ్బతి ఉపేందర్, పుట్టపాక నరసింహారావు, వి రామ నర్సింహారావు, కె వెంకన్న తదితరులు సభ్యులుగా వ్యవహరించారు. వివిధ పాఠశాలల సందర్శనలో భాగంగా మండల విద్యాధికారి మాగి గురవయ్య, ప్రధానోపాధ్యాయులు జనపనేని రామారావు తదితరులు పాల్గొన్నారు. పరిశీలనలో భాగంగా రికార్డులు, విద్యార్థుల పనితీరు, మూల్యాంకన విధాన అమలు తదితర అంశాలను బృందం సమీక్షించి పాఠశాలలకు అవసరమైన సూచనలు అందించినట్లు అధికారులు తెలిపారు.

## రైతులు తప్పక ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి...



**... కోదాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

మండల వ్యాప్తంగా ఉన్న రైతులంతా తప్పక ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పాలెం రజని తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నల్లబండగూడెం, కొమరబండ, కాపుగల్లు , గుడి బండ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సందర్శించడంజరిగింది. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ కార్డ్, లింక్ అయిన మొబైల్ నెంబర్ ఉండాలని మరియుభవిష్యత్తులో సంక్షేమ పథకాలైన పీఎం కిసాన్ రైతుబంధు, ఇతర పథకాల కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకి సంక్షేమ పథకాలు అందుతాయని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ అన్నది రైతులకు ప్రత్యేక నెంబర్ తో డిజిటల్ గుర్తింపు కార్డు అన్నారు. కనుక రైతులు ఆయా క్లస్టర్ పరిధిలో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా, మీసేవ కేంద్రాల ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. గ్రామాల వారి షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపీవో, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ జి పి ఓ లు, పంచాయతీ కార్యదర్శి,,రైతులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి కృషి



**నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

మండల మహిళా సంఘం అధ్యక్షురాలుగా మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన కోళ్ల పూడి విజయరాణిని ఎన్నిక చేసినట్లు ఏపీఎం దుర్గా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ లో నిర్వహించిన సంఘ సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా విజయరాణి, ఉపాధ్యక్షురాలుగా బండారు సుమతి, కోశాధికారిగా రేఖా లత, కార్యదర్శి గా రెడ్డిబోయిన పద్మ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాల బలోపేతం కొరకు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షురాలికి సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ సీనయ్య, కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## యువకుని ఆత్మహత్య..

**.... కోదాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

తండ్రి మందలించడంతో ఎలకల మందు తాగి కొడుకు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గణపవరంలో శుక్రవారం చోటు చేసుకుంది రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పసుపులేటి నాగరాజు (23) తన తండ్రి లక్ష్మయ్య ను గడ్డి మిషన్ ను కొనిపెట్టమని అడగగా అప్పులు ఎక్కువగా ఉన్నందున తండ్రి నిరాకరించ డంతో నాగరాజు ఈ నెల 9వ తేదీన ఎలకల మందు తాగినట్టు తెలిపారు. బాధితున్ని ఖమ్మం ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందజేస్తుండగా శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు.




## ప్రవేశ పరీక్షకు 18 కేంద్రాలు ఏర్పాటు
## జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్. పద్మ

**నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లాలో ఉమ్మడి గురుకులాల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 22న ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్. పద్మ తెలిపారు. జిల్లాలో 18 కేంద్రాల్లో 6, 363 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహించడంతోపాటు 6,7,8,9 తరగతులలో మిగిలిపోయిన సీట్లకు కూడా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. హాల్ టికెట్లు డౌన్లోడ్ చేయనివారు త్వరగా డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. హాల్ టికెట్లలో తప్పులు ఉంటే అందుకు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలను తీసుకొని పరీక్ష రోజున పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని అన్నారు. పరీక్షకు గంట ముందు కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్, పరీక్షా ప్యాడు, బ్లూ, బ్లాక్ పెన్నులు తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు.

## అందని రైతు భరోసా

**నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

:యాసంగి సీజన్ ప్రారంభమై రెండు మాసాలు గడిచిన రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో రైతాంగం ఎదురుచూస్తుంది. మున్సిపల్ ఎన్నికల నేపద్యంలో నిధులు విడుదలలో జాప్యం జరిగింది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తికాగానే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో రైతులు ఎదురుచూస్తున్నారు. ఎకరానికి 6000 రూపాయల చొప్పున రెండు విడతల్లో 12000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. కానీ ఈ యాసంగి సీజన్ కు సంబంధించి పెట్టుబడి సాయం మాత్రం అందలేదు. రైతు భరోసా కు సంబంధించి ప్రభుత్వం నుండి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. రైతులు మాత్రం సొంతంగా పెట్టుబడి పెట్టుకుని యాసంగి పంటల సాగు చేశారు. ప్రభుత్వం 5 ఎకరాలు లోపు ఉన్న వారికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేస్తుంది. అయినప్పటికీ పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరుగుతోంది. తమ ఇబ్బందులను గుర్తించి వెంటనే పెట్టుబడి సాయం నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

## ప్రణాళికతో కృషి చేస్తే విజయం

**నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



:ప్రణాళిక ప్రకారము కృషి చేస్తే విజయం సాధించవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు, విజయీభవ ట్రస్ట్ వ్యవస్థాపకులు చారు గుండ్ల రాజశేఖర్ అన్నారు. మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో శుక్రవారం విజయీభవ వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అపజయాలు విజయానికి సోపానాలని అన్నారు. గొప్ప వాళ్ళు అంతా ఎన్నో కష్టాలు, అపజయాలు పొందారని అయినప్పటికీ అపజయాల ఆధారంగా విజయాలను సాధించారని అన్నారు. టైం మేనేజ్మెంట్, శ్రద్ధ, ఆసక్తి, ఆత్మవిశ్వాసం, సంకల్పం ఉండాలన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుతే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు సామినేని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తా

పెద్దవూర ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని నాయనవాని కుంట తండా సర్పంచ్ రమావత్ వినోద్ నాయక్ అన్నారు. ఉపసర్పంచి నడ్డి లీలావతి నాగరాజు తో కలిసి సర్పంచ్ రమావత్ వినోద్ నాయక్ గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచిగా ఉపసర్పంచిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామంలో నెలకొన్న సమస్యలను దృష్టి సారించారు. ముఖ్యంగా నాయిన వాణికుంట స్టేజినుంచి నాయిన వాణికుంట తండా వరకు మూడు కిలోమీటర్లు దూరం రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లు,ముళ్ల పొదలు పిచ్చి మొక్కలుఇరువైపులా పెరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. అంతేగాక స్కూల్ బస్సులకు ఇబ్బందిగా మారింది. ఈ సమస్యను గుర్తించిన సర్పంచి, ఉపసర్పంచి జేసీబీ తో రోడ్లకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించటం మొదలుపెట్టారు. ఇంతకు ముందు గత కొద్ది రోజుల క్రితం ఈ రహదారిపై ప్రమాద కరంగా వున్న గుంత లు కూడా పూడ్చి ప్రమాదాలు జరుగకుండా చేశారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యకం చేస్తున్నారు. సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామంలో మంచినీటి సౌకర్యం, మురుగు కాలువ నిర్మాణం వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని సర్పంచి, ఉపసర్పంచి తెలిపారు. వార్డ్ మెంబెర్ రవి నాయక్,పులి రామారావు చీమట వెంకటేశ్వర్లు, కొట్టే సత్యనారి, రామావత్ దేవుసింగ్, సీతారాం, వినాయక్, జానీకరామ్, రాంబాబు, నాగరాజు, శివరాజు, నాగరాజు, నాగు రవీందర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే నా ధ్యేయం

పెద్దవూర, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గ్రామంలో ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని గర్నెకుంట సర్పంచ్ పిల్లి ఏడుకొండలు అన్నారు. మండలం లోని గర్నెకుంట గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచి పిల్లి కొండలు, ఉపసర్పంచి చెరుకుపల్లి చంద్రమోళి అధ్యక్షతన వార్డు సభ్యుల సమక్షంలో గ్రామ పంచాయతీ సమావేశం నిర్వహించారు. గ్రామం లో నూతన అంగన్వాడీ భవన నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం వంటి వాటిపై ప్రతి పాదనలు చేశారు. గ్రామం లో పారిశుధ్యం,సక్రమంగా తాగునీటి వనరులు, గ్రామ పంచాయతీ మోటార్ కు నూతన స్టార్టర్,మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కు గేట్ వాల్ ఏర్పాటు చేయాలని గ్రామసభ తీర్మానం



చేసింది.దానిని కార్యదర్శి నామ రమేష్ ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాణాల కౌంసమ్మ,మెండే శంకరయ్య, పుట్టపాక మంజుల, కట్టే బోయిన రాంబాబు,పంగ రేణుక,చెరకుపల్లి సరిత,నడ్డి శంకరయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా సులభరీతిలో బోధన జరగాలి

గురంపోడు, ఫిబ్రవరి 20 ప్రభాత వార్త

:ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధనాభ్యాస సామాగ్రిని విరివిగా వినియోగించి విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యేలా విద్యాబోధన జరగాలని జిల్లా విద్యాశాఖాధికారి బి. విక్రపతి అన్నారు. శుక్రవారం మండలంలోని కొప్పోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలకు సంబంధించి విద్యార్థులకు సులభంగా ఎలా బోధించాలనే విషయంలో తమ అనుభవాలను పంచుకుని సమర్థవంతంగా బోధించాలని అన్నారు. విద్యారికి చదువు పట అప్తి కల్గించేలా బోధన ఉండాలని అన్నారు. గ్రామస్థులు, తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి, రిసోర్స్ పర్సన్‌లు అన్ని పాఠశాలల హెచ్ఎంలు, టీఈచరు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి సహకపించాలితల్లిదండ్రులు తమ పిల్లలకు భవిష్యత్తులో ఉద్యోగఅవకాశాలు ఎక్కువగా ఉండే ఉపాధ్యాయ వృత్తి అబ్బించాలంటే గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చేర్చి బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని జిల్లా విద్యాశాఖాధికారి బి. విక్రపతి అన్నారు. శుక్రవారం నడికూడ ప్రాథమిక పాఠశాలలో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్‌కు జరిగిన సన్మాన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరాలను సమకూరుస్తున్న కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. నడికూడ పాఠశాలకు ఐదు లక్షల రూపాయలతో త్రాగునీరు, ఇతర వనరులను కల్పించిన శ్రీచరణ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కరుణశ్రీ, మండల విద్యాధికారి నోముల యాదగిరి, పాఠశాల హెచ్ఎం కాలం నారాయణ రెడ్డి, పీఆర్టీయూ మండల అధ్యక్షతర్యదర్శులు గౌస్ మెయినుద్దీన్, వి. మధుసూదన్ రెడ్డి, కందిమళ్ల కృష్ణారెడ్డి, టీచరు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసిన నల్గొండ జిల్లా ఎస్పీ

గుర్రంపోడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

:ఈనెల 9వ తారీఖున గుర్రంపోడు మండలం జూనుతల స్టేజి వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడం జరిగింది.ఈ ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందుకున్న గుర్రంపోడు 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్ లో తీసుకుని వారికి అవసరమైన ప్రథమ చికిత్స చేసుకుంటూ క్షేమంగా దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది.గాయపడిన క్షతగాత్రుడి వద్దనున్న 1,50,000 రూపాయలను క్షతగాత్రుని యొక్క బంధువులకు అందజేయడం జరిగింది.ఇట్టి విషయంలో నిజాయితీగా చాటుకున్న గుర్రంపోడు 108 సిబ్బంది ఈఎంటీ వెలుగు సత్యనారాయణ,పైలట్ మా రేపల్లి వెంకటేశ్వర్లు లను శుక్రవారం నల్గొండ పోలీస్ కేంద్ర కార్యాలయంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్



అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక ముందు కూడా ఇలాగే నిజాయితీగా నిస్వార్థంగా పేద ప్రజలకు సేవలు అందించాలని మరియు అన్ని డిపార్ట్మెంట్లలో కూడా ఇదే విధంగా నిజాయితీగా ఉండాలని వారు సూచించారు.

## హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గం

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:

హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తామని, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రరెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజ రమేష్ యాదవ్ పాలకవర్గ కౌన్సిలర్లు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో శుభ ముహూర్తాన చైర్మన్ కార్యాలయంలో బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా పూజారుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి అందిస్తున్న సంక్షేమ పథకాలకు గాను పట్టం కట్టారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి సేవకులుగా మున్సిపాలిటీ ప్రజలకు ఎప్పటికప్పుడు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పిస్తూ వారికి అందుబాటులో ఉండి పనిచేస్తామన్నారు. పదవులు చేపట్టిన సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పూలమాలలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నకిరేకంటికంటి అన్నపూర్ణ సైదులు, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, కడమంచి ప్రమీల శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, బొంగరాలు ఏసురాజు, దేపావతు ప్రసాద్, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, ఎడవల్లి మేరీ రంజిత్, గౌహర్ జెబిన్ మజారుద్దీన్, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ,నాయకులు చిట్టిపోలు యాదగిరి, మజ్జిగ పూ అశోక్ రెడ్డి, నిమ్మల లక్ష్మారెడ్డి, రామేశ్వరి మట్టారెడ్డి, మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, కుందురూ రాజేందర్ రెడ్డి, మంద నరేందర్ రెడ్డి, కుకడాల ఆంజనేయులు, ముజ్జ శ్రీహరి, జూపల్లి శ్రీనివాస్, డీలర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.






## విద్యాబుద్ధులు నేర్పిన గురువును సన్మానించిన సర్పంచ్

పెద్దవూర ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



తమకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన గురువు రిపోర్టర్ మూల శేఖర్ రెడ్డిని గర్నెకుంట నూతన సర్పంచి పీల్లి ఏడుకొండలు,ఉపసర్పంచి చెరకుపల్లి చంద్రమోళి,మాజీ సర్పంచి వార్డు సభ్యులు శుక్రవారం గర్నెకుంట గ్రామ పంచాయతీ కార్యాలయం లో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తమకు పునాదులు వేసిన గురువులను శాలువాలతో, పూలమాలలతో సన్మానించి ఆత్మీయతను చాటుకుంటున్నామని తెలిపారు.. అంతే గాక మండలంలో నెలకొన్న పలు సమస్యలు పత్రికలో రాస్తూ సమస్యలను సంభందిత అధికారులు దృష్టికి తీసుకెళ్లే విదంగా కతనాలు,వార్తలు రాసి కృషిచే స్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నామ రమేశ్,మాజీ సర్పంచ్ నడ్డి హాలియమ్మ, ,రామాంజనేయులు,వార్డ్ మెంబర్లు మెండే శంకర్, పుట్టపాక మంజుల, కట్టేబోయిన రాంబాబు, పంగ రేణుక, చేర్కుపల్లి సరిత, నడ్డి శంకరయ్య,, పగిళ్ల వెంకటయ్య, మెండే యాదయ్య,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## నేడు "ఉపాధిహామీ" ప్రజా వేదిక.

త్రిపురారం,ఫిబ్రవరి 20. ప్రభాతవార్త:.

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 20242025 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి ఈనెల 21న ఉదయం 10 గంటలకు స్థానిక రైతు వేదికలో ఓపెన్ ఫోరం ( ప్రజా వేదిక) నిర్వహించినట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. శుక్ర వారం ఆమె ఈమెలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 01/04 /2024నుండి 31/03/2025వరకు సుమారు రూ4.28 కోట్ల విలువగల 348పనులపై ఇటీవల 32 గ్రామపంచాయతీలలో నిర్వహించిన 15విడత సామాజిక తనిఖీ బృందం ఈనెల 8 నుండి 20 వరకు చేపట్టిన క్షేత్రస్థాయి తనిఖీలు, పనుల పరిశీలన అనంతరం నిర్వహించిన గ్రామసభలపై మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట ఏపీవో శ్యామల తదితరులున్నారు.

## హిందుత్వ ప్రతీక శివాజీ స్ఫూర్తితో పని చేయాలి

త్రిపురారం, ఫిబ్రవరి 20. ప్రభాతవార్త:.



హిందువులపై జరుగుతున్న అణచివేతను నిరసిస్తూ ముస్లిం సంస్థాదీశులతో పోరాడిన మరాఠా యోధుడు, హిందూ త్వ ప్రతీక చత్రపతి శివాజీ స్ఫూర్తితో నేటి యువత పనిచేయాలని సర్పంచ్ రాయి న బోయిన పుల్లయ్య అన్నారు. మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో గురువారం రాత్రి హిందూ వాహిని చత్రపతి శివాజీ యువజన సంఘం సౌజన్యంతో సంఘానిర్వహకులు వల్లపు రవి, ఎర్రబోయిన శివ ల ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా హిందుత్వాన్ని పటిష్టపరచుకునేందుకు, దాని పరిరక్షణకు హిందువులంతా సమైక్యంగా పనిచేయాలన్నారు. శివాజీ సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలకొండ శేఖర్, యువజన సంఘం సభ్యులు పెద పుల్లయ్య, మొగలయ్య, వెంకన్న, శ్రీను, సురేష్, అబ్బయ్య, రామయ్య తదితరులున్నారు.

## నడిగూడెంలో ఇఫ్తార్ విందు



నడిగూడెం, ఫిబ్రవరి 20,(ప్రభాతవార్త)

మండల కేంద్రమైన నడిగూడెంలో పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలను ఆచరిస్తున్న ముస్లింలకు శుక్రవారం స్థానిక మసీదులో నడిగూడెం మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. రంజాన్ పవిత్ర మాస ప్రాముఖ్యతను తెలియజేశారు.

## అంజిరెడ్డి ప్రధమ వర్ధంతి

చిలుకూరు. ప్రభాతవార్త ఫిబ్రవరి 20

మండల పరిధిలోని జర్రిపోతుల గూడెం గ్రామంలో శుక్రవారం రణబోతు అంజిరెడ్డి ప్రధమ వర్ధంతిని సిపిఐ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. అంజిరెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి కాంపాటి వెంకటయ్య, సర్పంచ్ లలిత రమేష్, ఉప సర్పంచ్ దుర్గ నారాయణ మిడాల రాజు, జయసుధ రాజు, బి ర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అనంత వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు రణబోతు పిచ్చిరెడ్డి, డేటు సోమాచారి, ది కామ్రేడ్ అంజన్న సతీమణి రణబోతు రమణ, పార్టీ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలపై ధర్నాను జయప్రదం చేయండి

రా మన్నపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవా ర్త

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యను గ్రామీణ పేదలు ప్రతిఘటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన విబిజి. రామ్ జి బిల్లును ఉపసంహరించుకోవాలని మార్చి 2న రామన్నపేట ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని జనంపల్లి,కక్కిరేణి ఇస్కిళ్ళ,దుబ్బాక గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వామపక్ష పార్టీల పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని సమానతంగా రూపురేఖలు మార్చిందని.. నూతన విధానం మూలంగా గ్రామాల్లో ఉపాది కుంటుపడుతుందని,కేంద్రం 90శాతం వాటా నుండి 60శాతం కు తగ్గించుకొని బాధ్యత నుండి తప్పుకుంటుందని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం 600రూ చెల్లించాలని అన్నారు. పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి గ్రామీణ పేదలకు ఉపాధిని గ్యారెంటీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంక టేశం, కందుల హనుమంతు, దుబ్బాక సర్పంచ్ గట్టు నరసింహ, గన్నెబో యిన విజయభాస్కర్,వేముల సైదులు, పులి బిక్షమయ్య,గుండాల ప్రసాద్, గుండాల నరేష్, కన్నెబోయిన యాదయ్య,గట్టు గోపయ్య,పుట్టల ఉదయ్ కుమార్, కంబాలపల్లి మత్స్యగిరి,గట్టురాజ్‌కుమార్,జ్యోతిబసు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్ కార్మిక వర్గాలకు తీవ్ర అన్యాయం చేసేదిగా, కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేదిగా ఉందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్ విమర్శించారు. శుక్రవారం కోమటిరెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 53 లక్షల 47 వేల 315 కోట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికీ కార్మికులకు కేటాయించింది శూన్యం అని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సరిపడ నిధులుకేటాయించకపోవడంతో గ్రామీణ పేదల జీవనోపాధి దెబ్బతిం టుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు పన్ను రాయితీలు, ఉత్పత్తి ప్రోత్సాహకాలు, ప్రత్యేక ప్రోత్సాహక పథకాల ద్వారా వేల కోట్ల రూపాయల సబ్సిడీలు ఇవ్వడం ప్రజావ్యతిరేక చర్యగా అభివర్ణించారు. ప్రజల పన్ను డబ్బుతో కార్పొరేట్లను ప్రోత్సహించడం సరైంది కాదని, ఆ నిధులను ఉపాధి సృష్టి, కనీస వేతనాల పెంపు, పింఛన్లు సామాజిక భద్రతకు కేటాయించాలని,కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, మాయ కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్ ,గొరిగే సోములు, పైళ్ల గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, చెక్క రమేష్,జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, గంధమల్ల మాతయ్య, బత్తుల దాసు,పోతరాజు జహంగీర్, తూటి వెంకటేష్, శ్రీరాములు, కసగోని లలిత, బుర్రు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ పరీక్షలకు సిద్ధం చేయాలి



నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :

ండలం లోని ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలు జడ్పీహెచ్ఎస్ నడిగూడెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎస్ ఫలితాల ఆధారంగా మాకు టెస్ట్ 1 , 2 ఫలితాల ఆధారంగా విద్యార్థుల అభ్యసన ప్రగతిని పరిశీలించి మెయిన్ టెస్ట్ కు సిద్ధం చేయగలరు అని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఆర్పీలుగా శ్రీనివాసు శ్రీధర్ కోటయ్య లు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముదిగొండ శ్రీనివాస్, గోపయ్య బాబు, ఉపాధ్యాయులు జ్యోతి, కరుణ,స్వరూప ,పద్మావతి, వీ జ్యోతి ,రవీందర్ నాగేశ్వరరావు, మీరా కోటిలింగం, శ్రీనివాసు, సురేషు ,ఉపేందర్ ,సిఆర్పిలు నందిగామ రామారావు, గురుస్వామి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించాలి:జడ్పీ సీఈవో శిరీష



మునగాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :

మండలంలో ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించాలని జడ్పీ సీఈవో శిరీష అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 16వ విడత ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునగాల మండలంలో నిర్వహించిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ నిర్వహించి వాటిని విచారించినట్లు తెలిపారు. అవకతవకలకు పాల్పడిన వారి నుండి రికవరీ చేయనున్నట్లు చెప్పారు. ఓపెన్ ఫోరం లో గ్రామాల వారిగిన జరిగిన పనులను వాటి ఖర్చు వివరాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ , సూర్యాపేట ఏపీ డి పవన్ కుమార్, కోదాడ ఏపీ డి యామిని, అంబుడ్స్ మెన్ లచ్చిరాం నాయక్, ఎంపీ ఓ నరేష్, ఏపీఓ శైలజ, టి ఏ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి.

..... కోదాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :



విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని ఎమ్మె స్ విద్యాసంస్థల సీఈవో ఎస్ఎస్ రావు పేర్కొన్నారు . శుక్రవారం స్థానిక స్నేహ నర్సింగ్ కళాశాల విద్యార్థులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమ్మాయిలు విద్యారంగంలో ముందంజలో ఉన్నారని ధైర్యంగా ముందుకు సాగాలని, ఒక లక్ష్యాన్ని ఎంచుకొని క్రమశిక్షణతో చదువుకొని ఆ లక్ష్య సాధనకు కృషిచేసి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలన్నారు. అమ్మాయిలు మొబైల్ ఫోన్లకి దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో రోజురోజుకీ మహిళల మీద జరుగుతున్న రకరకాల దాడులను ముక్తకంఠంతో ఎదుర్కోవాలని, అందుకు విద్యయే ఏకైక మార్గమన్నారు.




## ఉచిత కంటి వైద్య శిబిరం

చండూరు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:



మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చండూరు పట్టణ,మండల ప్రజలందరూ వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈనెల 22 ఆదివారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఉదయం 9గంటల నుండి ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.50 సంవత్సరాల వయసు పైబడినవారు ఆధార్‌కార్డుతోపాటు,ఫోన్ నెంబర్, గతంలో వాడుతున్న మందులను వెంట తీసుకొని రాగలరని తెలిపారు.అదేవిధంగా కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్నవారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారని వెల్లడించారు.చండూరు పట్టణ,మండల ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.కంటి పరీక్షలకు వచ్చేవారు ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకురాగాలని తెలిపారు.

## అగ్రిషోకు వెళ్లే రైతులకు ఉచిత ప్రయాణం.భోజన వసతి

చండూరు రూరల్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



టిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతుబడి అగ్రిషోకు వెళ్లే రైతులకు ఉచిత ప్రయాణం, భోజన వసతి కల్పిస్తున్నట్లు టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకటరామిరెడ్డి తెలిపారు.ఈనెల 22 ఆదివారం హైదరాబాదులో ఎన్టీఆర్ స్టేడియంనందు రైతుబడి ఆధ్వర్యంలో అతిపెద్ద వ్యవసాయ ప్రదర్శన జరుగనుంది.ఈ సందర్భంగా చండూరు మండల రైతులను ఉచితంగా హైదరాబాద్ తీసుకెళ్లి,టిఆర్ ఫౌండేషన్ బొబ్బల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని రైతుబడి అగ్రిషోలో మండల రైతులందరూ పాల్గొనాలని కోరారు.

## బెల్ట్ షాపులు, నాటు సారా పై కఠిన చర్యలు

మర్రిగూడ /గట్టుప్పల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



గట్టుప్పల్ మండలంలో అక్రమ మద్యం విక్రయాలు, నాటు సారా తయారీ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి చట్ట విరుద్ధ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం.సంజీవరెడ్డి తెలిపారు. యావత్ మండల ప్రజలకు ముఖ్య గమనిక విడుదల చేస్తూ ఆయన స్పష్టం చేశారు. మండలంలో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయించినా, నాటు సారా తయారు చేసి అమ్మినా, సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి నేరస్తులను జైలుకు పంపించడంతో పాటు రూ.5 లక్షల వరకు బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం, రోడ్లపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం, ప్రభుత్వ ఉద్యోగులపై అసభ్య పదజాలం ఉపయోగించడం లేదా దాడులకు పాల్పడడం వంటి ఘటనలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల ప్రజలు క్రమశిక్షణతో మెలిగి, పరస్పరం సోదరభావంతో జీవిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని ఎస్సై కోరారు. అక్రమ మద్యం వ్యాపారాన్ని పూర్తిగా నిలిపివేయాలని, చట్టాలను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

## వార్డు సభ్యులు ప్రజలకు మెరుగైన పాలనను అందించాలి

**ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు**

**కట్టంగూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు గ్రామాలలో ప్రజలకు మెరుగైన పాలనను అందించాలని ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు అన్నారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు మొదటి విడతగా ఈనెల 16 నుండి శిక్షణ తరగతులు నిర్వహించగా 10 గ్రామాలకు చెందిన 106 మంది సభ్యులకు శుక్రవారంతో శిక్షణ పూర్తయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్డు సభ్యులు గ్రామాలను అభివృద్ధి చేసేందుకు, ప్రజా సమస్యలను పరిష్కరించే దుకు కృషి చేయాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు ఈ సందర్భంగా ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి స్వరూపరాణి, పర్యవేక్షకులు



చింతమల చలపతి, టిటిటిలు వెంకన్న, మల్లేష్, నరసింహా స్వామి, సైదులు, పంచాయతీ కార్యదర్శి, వడ్డకొండ అశోక్ గౌడ్, కట్టంగూర్ ఉప సర్పంచ్ గుండు రాంబాబు, మాజీ ఉప సర్పంచులు నాగోజు వెంకటాచారి, తండు గిరిబాబుగౌడ్, వార్డు సభ్యులు అయితగోని సైదులుగౌడ్, ఎరుకల శశిధర్, కానుగు శీను, అయితగోని సైదమ్మ, మైనం ఉమా అంబేద్కర్, ముశం లావణ్య ఉమేష్, ఏకుల సుజాత సైదులు, శ్రీరామ సంధ్యా వీరేశం, బొమ్మగాని మహేష్ గౌడ్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి ప్రీస్కూల్ ప్లే మెటీరియల్

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 20**




చిన్నారుల సర్వాంగీన వికాసానికి ప్లే మెటీరియల్ను అంగన్వాడీ కేంద్రానికి అందజేశారు. పి యండి జి ప్రథమ్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నార్కెట్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నార్కెట్పల్లి-4వ అంగన్వాడీ కేంద్రానికి ప్రీస్కూల్ చిన్నారుల కోసం అవసరమైన ప్లే మెటీరియల్ను శుక్రవారం సంస్థ ప్రతినిధులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని విద్యా మరియు వినోదాత్మక సామగ్రిని అందజేశారు. ఈ ప్లే మెటీరియల్ ద్వారా పిల్లల శారీరక, భాషా, మేధో మరియు సామాజిక వికాసాలు మెరుగుపడతాయని అధికారులు తెలిపారు. ప్రాథమిక దశలోనే సరైన ప్రీస్కూల్ విద్యా వాతావరణం కల్పించడం ద్వారా చిన్నారుల భవిష్యత్తు బలపడుతుందని పేర్కొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ తరఫున ఈ సహకారం అందించిన పి అండ్ జి ప్రథమ్ ఎన్జీవో సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రీస్కూల్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సంస్థ సేవలను వారు ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ సీడీపీఓ ఆగ అస్రా అంజుమ్, వార్డ్ మెంబర్లు రాంబాబు, జాన్ బి, ప్రైమరీ స్కూల్ టీచర్ విజయలక్ష్మి, సూపర్వైజర్ సరిత, పి అండ్ జి ప్రథమ్ ఎన్జీవో ప్రతినిధి అరుణశ్రీ , అంగన్వాడీ టీచర్ లక్ష్మి, జీపీ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు మరియు బాలింతలు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి దాతలు విరాళాలు

**కట్టంగూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త,**

మండలంలోని కలిమెర గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి గుడి పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన పలువురు తమ వంతుగా విరాళాలు అందజేశారు. గురువారం గ్రామానికి చెందిన కమ్మంపాటి శంకర్ సౌజన్య, గాధగోని రామలింగయ్య నాగలక్ష్మి, కుంచం మహేష్ రాజేశ్వర్, కుంచం సంపత్ కవిత, గడపాక పరమేష్ పూలమ్మ, కత్తుల అయ్యన్న నాగలక్ష్మి దంపతులు, చింతపల్లి జయమ్మ కీర్తిశేషులు నరసింహుల కుమారులు, కత్తుల యాదమ్మ కీర్తిశేషులు యాదయ్య జ్ఞాపకార్థం విరాళాలు అందజేశారు. అదేవిధంగా గద్దపాటి వెంకన్న సైదమ్మ, గాదపాక నాగయ్య సైదమ్మ, కత్తుల నరసింహ అనసూయ (ఆర్టీసీ డ్రైవర్), కత్తుల శ్రీను అనిత దంపతులు తమ వంతు విరాళాలను అందజేశారు. గ్రామంలోని ప్రజలు



స్వచ్ఛందంగా ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలను అందజేస్తున్నారు. విరాళాల సేకరణలో తోటకూరి యాదయ్య, ఖమ్మంపాటి యాదయ్య, నాగోజు వెంకటాచారి, గద్దపాటి జలంధర్, తండు గిరిబాబుగౌడ్, గాదగోని రామ లింగయ్య, కత్తుల యాదగిరి, పూదుటి నరహరి, కత్తుల నర్సింహ ఆర్టీసీ, పూదుటి ఆనంద్, ముస్కు శంకర్, గద్దపాటి వెంకన్న, గద్దపాటి వీరయ్య, కుంచం నరసింహ (డోజర్, కత్తుల నాగయ్య పాల్గొన్నారు.

## కొండ వెంకటేష్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన కొండ. జానయ్య గౌడ్



**నకిరేకల్. ప్రభాతవార్త .ఫిబ్రవరి .20** నకిరేకల్ పట్టణం లోని వాసవి నగర్ 10 వ వార్డ్ కు చెందిన కొండ వెంకటేశం గౌడ్ శుక్రవారం ఉదయం కల్లు గీయటానికి తాటి చెట్టు ఎక్కు చుండగా ప్రమాదవ శాత్తున మోకు జారి కింద పడి బలమైన గాయాలు తగిలాయి . ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న కొండ వెంకటేశం గౌడ్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి ప్రభుత్వం ద్వారా వెంటనే ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలి . కొండ జానయ్య గౌడ్ మాజీ డైరెక్టర్ ఉమ్మడి రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ హైదరాబాద్ ఇంకా ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ , నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ వెంకన్న గౌడ్ .10 వ వార్డ్ కౌన్సిలర్ చౌగోని అఖిల లక్ష్మణ్ గౌడ్ , నకిరేకల్ కల్లు , చౌగోని శివ గౌడ్ , సిగ రామకృష్ణ గౌడ్ , తంతెనపల్లి సతీష్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ సెమినార్లో పరిశోధన పత్రం

**ఎంజియూ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ డా అలీ బేగ్.**



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 20** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ డా మీర్జా రాజా అలీ బేగ్ జూన్ 24 నుండి 28 వరకు టర్కీ వేదికగా జరగనున్న మూడవ అంతర్జాతీయ ఆరోగ్య మరియు వ్యాయామ విద్య సదస్సులో తన పరిశోధన పత్రాన్ని సమర్పించ నున్నారు. డా అలీ " ప్లే విత్ ఇన్ సేఫ్ బౌండరీస్ ఎం పవరింగ్ యూనివర్సిటీ స్పోర్ట్స్ త్రూ స్ట్రాటజిక్ సెక్యూరిటీ ప్లానింగ్" అంశంపై తను చేసిన పరిశోధనను ఇస్తాంబుల్లో సమర్పించనున్నారు. విశ్వవిద్యాలయాల్లో సెక్యూరిటీ పాత్ర మరియు స్పోర్ట్స్ రంగానికి సంబంధించిన అంశాలలో తన పరిశోధన జరిగినట్టు ఆయన తెలిపారు. డా అలీ బేగ్ పూర్వం జస్టిస్ విభాగంలో జాయింట్ డైరెక్టర్గా సేవలందించి పదవి విరమణ అనంతరం ఎంజియూలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్గా సేవలు అందిస్తున్నారు. పదవి విరమణ అనంతరం పరిశోధనలో మక్కువ ఎంతో ఉత్సాహంగా పరిశోధించడం అభినందనీయమని ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మరియు రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవిలు డా బేగ్ ను అభినందించారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్. ప్రభాతవార్త. ఫిబ్రవరి. 20**



నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అమరోజు సాయి గణేష్ సోదరి వివాహ వేడుకకు నకిరేకల్ పట్టణ కేంద్రంలోని రిలీశ్ గార్డెన్స్ నందు జరిగిన వివాహ వేడుకకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు... ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ .శ్రీనివాస్ గౌడ్ సామ .శ్రీనివాస్ రెడ్డి. రాచకొండ వెంకన్న గౌడ్ .మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ గణేష్. విజయ్. తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేటర్ యామ కవితా దయాకర్ను సన్మానించిన నాయకులు

**కట్టంగూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త,**



ఇటీవల జరిగిన నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికల్లో 48వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన యామ కవితా దయాకర్ ను కట్టంగూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజారత్నం, బుచ్చాల వెంకన్న లు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కవితా దయాకర్ ను గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.

## స్వయం ఉపాధి వైపు యువత అడుగులు

**బెల్లం చాయ్ షాప్ ప్రారంభించిన ఎస్ఐ మామిడి రవికుమార్**



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గ్రామీణ యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తే ఆర్థిక స్వావలంబన సాధ్య మవుతుందని చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ అన్నారు. చిట్యాల మండలం లోని పెద్దకాపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీమల్లికార్జున బెల్లం చాయ్ షాప్ ను ఆయన శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత తమకున్న నైపుణ్యాలను వినియోగించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా చిన్నచిన్న వ్యాపారాలు, సృజనాత్మక ఆలోచనలతో ముందుకు వస్తే ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనగంటి నరేష్, నూతి వెంకటేష్, ఆవుల జానయ్య, గుంటోజు రమేష్, అవుశెట్టి మహేష్, తెల్సూరి నగేష్, శ్రీకాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

క్రీడాకారులకు సిఎం కప్ పోటీల ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు..

రాష్ట్రస్థాయి సీఎం కప్ కోకో పోటీలను ప్రారంభించిన నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

నల్గొండ. ప్రభాతవార్త. ఫిబ్రవరి .20





శుక్రవారం మేకల అభినవ స్టేడియంలో రాష్ట్ర స్థాయి కోకో పోటీలను ప్రారంభ కార్యక్రమంలో భాగంగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని (టార్చ్) వెలిగించి మ్యాచ్ ను ప్రారంభించారు అనంతరం శాంతి, సామరస్యానికి చిహ్నంగా పావురాలను ఎగురవేసి, రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి వదిలినారు .ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తున్నారని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలులో రాణించాలి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభ గుర్తించి వారిని వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం సీఎం కప్పు నిర్వహిస్తుందని క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరత్వాన్ని కలిగిస్తాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది . జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జూనియర్ కోకో పోటీలు నిర్వహించడం 33 జిల్లాల క్రీడాకారులు కష్టపడి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ,గ్రామీణ స్థాయి నుంచి విద్యార్థులను గుర్తించి తోడ్పడదించడమే సి ఎం కప్ పోటీల ముఖ్య ఉద్దేశం భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు ఇలాంటి పోటీల ద్వారానే తయారవుతారని ,క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రాష్ట్రస్థాయిజూనియర్ బాలికలకు బాలురకు కోకో పోటీలను జిల్లాలో నిర్వహించడం గర్వంగా ఉంది జిల్లాలో క్రీడా కారులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అక్బర్ అలీ, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి,కార్పొరేటర్ ఖలీల్,ప్రజాప్రతినిధులు, క్రీడా శాఖ అధికారులు, కోచ్‌లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కమిటీ సమావేశం

## నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఫిబ్రవరి 20





శుక్రవారం కలెక్టర్ కార్యా లయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా అతిపెద్ద జిల్లా అని ,అనేకమంది నిరు పేదలకు వివిధ రంగాలలో సహకారం అవసరం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా విద్య, వైద్యం, సంక్షేమ రంగాలలో పేద ప్రజలకు సహకారం అందించడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద పరిశ్రమలు ,రైస్ మిల్లులు, వాణిజ్య బ్యాంకుల వంటివి సంస్థలు ముందుకు రావాలని కోరారు.ఒకే ప్రాంతంలో, కొన్ని రంగాలలో మాత్రమే పారిశ్రామిక సంస్థలు, ఇతరులు సి ఎస్ ఆర్ నిధులు అందజేయడం వల్ల ఒక ప్రాంతం మాత్రమే అభివృద్ధి చెందుతుందని,అలా కాకుండా ఒక క్రమ పద్ధతిలో అన్ని రంగాలలో సహకారం అందిస్తే బాగుంటుందని తెలిపారు. ఈ విషయమై ఇటీవలే జిల్లా స్థాయిలో సి ఎస్ ఆర్ జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ,ఆయా సంస్థలు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అందించే ఆర్థిక సహాయానికై ఆ కమిటీ ఆమోదంతో అందిస్తే జిల్లా వ్యాప్తంగా అవసరమైన రంగాలలో, అవసరమైన చోట ఆర్థిక సహకారం అందుతుందని తెలిపారు. ఇందుకుగాను ఆయా పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలు ,బ్యాంకర్లు, రైస్ మిల్లర్లు అంగీకరించడమే కాకుండా జిల్లా కలెక్టర్ చర్యకు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో పనిచేస్తున్న పరిశ్రమలు, వాణిజ్య బ్యాంకులు, రైస్ మిల్లర్లు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఇదివరకే సహకారం అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకపై ఒక క్రమ పద్ధతిలో సిఎస్ఆర్ నిధులను వినియోగించడం ద్వారా జిల్లాలోని నలుమూలల ఉన్న విద్యా సంస్థలు ,ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సంక్షేమ హాస్టల్లు, తదితర రంగాలలో సహకారం అందిస్తే పేద ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగ కరంగా ఉంటుందని తెలియజేశారు. జిల్లా అవసరాలకు అనుగుణంగా విద్య, వైద్య,తాగునీటి,పర్యావరణ, గ్రామాభివృద్ధి రంగాల్లో ప్రాధాన్యతా ప్రాజెక్టులు ఎంపిక చేసి నిధులు వినియోగించాలని కలెక్టర్ చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, రైస్ మిల్లర్లు ,బ్యాంకు నియంత్రణ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు

# సహజ, ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత గల ప్రదేశాలను గుర్తించి సమగ్ర మాస్టర్ ప్లాన్ తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త .ఫిబ్రవరి .20** శుక్రవారం కలెక్టరేట్ లో టూరిజం పై నిర్వహించిన సమావేశంలో పర్యాటక ప్రాధాన్యత గల ప్రాంతాలుగా పచ్చల ఛాయా సోమేశ్వర ఆలయం, లతీఫ్ సాబ్ గుట్ట, కాపురాల గుట్టపై రోప్‌వే ఏర్పాటు, డిండిప్రాజెక్ట్ వద్ద బోటింగ్ సదుపాయాల విస్తరణ, దేవరచర్ల శివాలయం, కాశిరాజుపల్లి ఏలేశ్వరం, ఏకేబీఆర్ అజిలాపురం జలపాతం, పాలెం లక్ష్మీనరసింహస్వామి ఆలయం, అలాగే నెల్లికల్లు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలను అభివృద్ధి చేసే విషయమై సమీక్షించారు. గుట్టల ప్రాంతాలలో రోప్‌వేలు, వ్యూ పాయింట్లు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభవం కలుగుతుందని, అటువంటి ప్రాజెక్టులకు సాంకేతిక సాధ్యత నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జలపాతాలు, అడవి ప్రాంతాలలో ఏకో టూరిజం అభివృద్ధి చేసి ప్రకృతి సంరక్షణకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా స్థానిక యువతకు గైడ్స్, హోం స్టేలు, ఫుడ్ కోర్టులు, హస్తకళల విక్రయ కేంద్రాలు, ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా ఆదాయం పెరగడంతో పాటు, ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని,అందువల్ల త్వరితగతిన సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమా వేశంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఏఎస్పి రమేష్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,చండూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, బుద్ధవనం ఇంచార్జ్ శ్యాం సుందర్,టూరిజం, అటవీ, ఆర్కియాలజీ శాఖల అధికారులు హాజరయ్యారు.




# బంగారు భవిష్యత్ కోసం ఎన్జీ కళాశాలలో చేరండి

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్







**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** అత్యుత్తమ విద్యాత్మిక ప్రగతి కోసం, క్యాంపస్ ప్లేస్ మెంట్స్ కోసం డిగ్రీ నాగార్జున ప్రభుత్వ కళాశాలలో చదవాలని ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ కోరారు. శుక్రవారం ఎన్జి కళాశాల అధ్యాపకులు డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, డా. వెల్దండి శ్రీధర్, ఎం. వేంకట్ రెడ్డి, డా. ఎ. వెంకటేశంలతో కూడిన అధ్యాపక బృందం పట్టణంలోని పలు జూనియర్ కళాశాలలను సందర్శించి ఎన్జి ప్రభుత్వ కళాశాల పట్ల అవగాహన కల్పించి 20262027 అకాడమిక్ ఇయర్ దోస్త్ ఆన్ లైన్ అడ్మిషన్లలో మొదటి ఎంపికగా ఎన్జి కళాశాలను ఎన్నుకోవాలని సూచించారు. అపారమైన బోధనానుభవం, అత్యున్నత డిగ్రీలు గల అధ్యాపకులచే తరగతుల బోధన ఉంటుందని వారు తెలిపారు.అధునాతన భవనం, అత్యాధునిక హంగులతో కూడిన ప్రయోగ శాలలు, విశాలమైన క్రీడా మైదానం, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి వంటి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నో విలువైన అకాడమిక్, ఫిక్షన్, నాన్ ఫిక్షన్, పోటీపరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. తెలంగాణ స్టేట్ నాలెడ్జ్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పోటీ పరీక్షలకు సిద్ధం చేయడంతో పాటు క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్ లు కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. అంతే కాకుండా డిగ్రీ ఫైనల్ విద్యార్థులు దేశంలోని పలు సెంట్రల్ యూనివర్సిటీలలో,రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్లు పొందేలా ఆయా సబ్జెక్టులలో పిజీ ప్రవేశ పరీక్షల కోచింగ్ కూడా ఇస్తున్నామని తెలిపారు. ఎన్ జి కళాశాల విద్యార్థులు ప్రతియేటా ఇంటర్ యూని వర్సిటీ, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. మహిళలకు, పురుషులకు విడివిడిగా హాస్టళ్ళు నగరంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నామమాత్రపు ఫీజుతో కళాశాలలో బిఏ, బికాం, బియ్యస్సీ, బిబిఏ, బిసిఏ లలో సుమారు 20 రకాల కోర్సులు ఆఫర్ చేస్తున్నామని తెలిపారు. ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ అవకాశలను దృష్టిలో ఉంచుకొని రాబోవు విద్యా సంవత్సరంలో దోస్త్ ఆన్ లైన్ అడ్మిషన్లలో మొదటి ప్రిఫరెన్స్ గా నాగార్జున ప్రభుత్వ కళాశాలను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గత సర్పంచ్ ఇండ్ల పర్మిషన్ బిల్లులు ఆన్లైన్ నమోదు చేయకపోవడం పై గ్రామ సభలో చర్చ

**ఆత్మకూర్ యం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త..** ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో గ్రామసభలో లబ్ధిదారులు గత సర్పంచ్ ఇండ్ల పర్మిషన్ బిల్లులు ఆన్లైన్లో చేయకపోవడంతో బిల్లులు కాజేశారని ప్రస్తుత సర్పంచ్కు గ్రామసభలో చర్చ చేశారు మొదటి గ్రామ సభలో సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకుల సమక్షంలో చర్చ కొనసాగించారు అనంతరం అంగడి నుండి శివుని గుడి వరకు రోడ్డు వెడల్పు కొనసాగించాలని తీర్మానం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి చందర్ గౌడ్ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ వార్డ్ మెంబర్లు మాజీ సర్పంచ్లు జన్నాయి కోడెనగేష్ యాస లక్ష్మారెడ్డి అఖిలపక్ష పార్టీల నాయకులు యాస ఇంద్రారెడ్డి బొబ్బల ఇంద్రారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోచంపల్లి మున్సిపల్ నూతన పాలక వర్గం పదవీ స్వీకారం

**ఎమ్మెల్యే కుంభం సమక్షంలో ఘనంగా నిర్వహించిన మహోత్సవం**

**అభివృద్ధే లక్ష్యమని చైర్మన్ స్పష్టం**

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**



భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్ పర్సన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్‌లు శుక్రవారం ఘనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో నిర్వహించబడింది. స్థానిక నేతాజీ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, కాంగ్రెస్ శ్రేణులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూలహారాలు, బ్యాండ్ల మేళాలతో పట్టణం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. పదవీ స్వీకరణ అనంతరం చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పోచంపల్లిని అభివృద్ధి పరంగా



ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, రహదారులు, తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైట్లు, పట్టణ సుందరీకరణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పారదర్శక పాలన అందించాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో వేగం తీసుకురావాలని, పట్టణ సమస్యల పరిష్కారంలో చైర్మన్, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, సూరపల్లి రాధిక రమేష్, దేవరాయ కుమార్, జును కల లావణ్య యాదగిరి, శ్రీరామ్ మంజుల లింగస్వామి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పోచంపల్లి అభివృద్ధి దిశగా నూతన పాలక వర్గం బాధ్యతలు స్వీకరించడంతో పట్టణ ప్రజల్లో ఆశావహ వాతావరణం నెలకొంది.

## నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

**రామన్నపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతున్నట్లు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని ఇంద్ర పాలనగరంలో నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను వారు ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వ పదేండ్ల పాలనలో ఈ ప్రాంతానికి ఒక్క పేదవానికి ఇల్లు మంజూరు కాలేదని, అప్పటి ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వానికి తేడా ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని ప్రతి ఎన్నికలలో అది స్పష్టంగా కనిపిస్తుందని ఎమ్మెల్యే వీరేశం తెలిపారు. టిఆర్ఎస్ నేతలు



చెప్పే కల్లబొల్లి కబుర్లకు ప్రజలు మోసపోరని వారికి స్పష్టమైన అవగాహన ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ పూస బాలమణి, మోటే రమేష్ ,నాయకులు ఎండి అక్రమ్, ఎండి జమీరుద్దీన్, గుత్త నర్సిరెడ్డి, కొమ్ము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగ బస్టాండ్ పునరుద్ధరణకు బీజేపీ వినతి

**గుండాల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను పునరుద్ధరించి ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ రెడ్డి మాట్లాడుతూ, మండల ప్రజలు ప్రయాణాల కోసం రోడ్ల పక్కనే నిలబడాల్సి వస్తోందని తెలిపారు. ఎండలోనూ, వానలోనూ సరైన ఆశ్రయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో బస్టాండ్ ఉన్నప్పటికీ దాన్ని వినియోగంలోకి తీసుకురాకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి, నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. బస్టాండ్ పునరుద్ధరణతో ప్రయాణికులకు సౌకర్యం కలగడంతో పాటు రవాణా వ్యవస్థ కూడా మెరుగుపడుతుందని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు చేడ నాగయ్య, మండల ఉపాధ్యక్షుడు వెంపటి సురేష్, మండల కోశాధికారి నర్సింగోజు పరమేశ్వరి, సీనియర్ నాయకుడు మోకు దయాకర్ రెడ్డి, బీజేవైయం మండల అధ్యక్షుడు సింగారం సోమరాజు, శక్తి కేంద్రం ఇంచార్జి కిషోర్, ఎర్రగోల్ల నరసింహా, గొల్లపల్లి సురేష్, సంగీత, ఆవుల సాయి తేజ, కాళి సుమలత, మహేందర్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. బస్టాండ్ పునరుద్ధరణపై అధికారులు, ప్రజాప్రతినిధులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




## చేనేత కళాకారులకు ప్రతిష్టాత్మక అవార్డు అవకాశం

**యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

చేనేత రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన కళాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు-2026 కోసం అర్హులైన చేనేత కళాకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత , జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ. శ్రీనివాసరావు తెలిపారు. సంప్రదాయ చేనేత కళను పరిరక్షిస్తూ, నూతన డిజైన్లను సృష్టిస్తున్న కళాకారులకు ఈ అవార్డు ఒక గుర్తింపుగా నిలుస్తుందని వివరించారు. నేత విభాగంలో దరఖాస్తు చేసుకునే కళాకారులు డిసెంబర్ 31, 2025 నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి. చేనేత రంగంలో కనీసం 10 సంవత్సరాల అనుభవం తప్పనిసరి. డిజైనింగ్ విభాగంలో దరఖాస్తుదారులు 25 సంవత్సరాలు పూర్తి చేసి, కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్, నారాయణపేట చీరలు, తివాచీలు, ఇతర హ్యాండ్‌లూమ్ ఉత్పత్తుల తయారీలో నైపుణ్యం కలిగిన కళాకారులు దరఖాస్తుకు అర్హులని తెలిపారు. దరఖాస్తుదారులు తమ చేత తయారు చేసిన పూర్తి ఫాబ్రిక్ నమూనాను యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టరేట్‌లోని చేనేత , జౌళి శాఖ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. సమర్పించే నమూనా పూర్తిస్థాయిలో ఉండాలని, గతంలో విక్రయించని , పూర్తిగా స్వీయ సృష్టి అయి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. అదేవిధంగా నమూనా తమ స్వంత సృష్టి అని పేర్కొంటూ స్వీయ ప్రకటన సమర్పించాల్సి ఉంటుంది. జిల్లా స్థాయిలో దరఖాస్తులను పరిశీలించిన అనంతరం, జిల్లా కలెక్టర్ ఆమోదంతో రాష్ట్ర స్థాయి అవార్డు ఎంపిక కమిటీకి ప్రతిపాదనలు పంపిస్తారు. తుది ఎంపికైన కళాకారులకు రూ.25,000 నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, శాలువాతో ఘన సత్కారం అందజేస్తారు. అవార్డు ప్రదానం అనంతరం నమూనా వస్త్రాలను సంబంధిత కళాకారులకు పోస్టు ద్వారా తిరిగి పంపిస్తారని అధికారులు తెలిపారు. దరఖాస్తు ఫారాలు జిల్లా చేనేత ,జౌళి శాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల కళాకారులు మార్చి 31, 2026లోపు దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. చేనేత కళాకారుల ప్రతిభకు గుర్తింపు కల్పించడంతో పాటు సంప్రదాయ వృత్తులను ప్రోత్సహించేందుకు ఈ అవార్డులు కీలకంగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కడియం రామచంద్ర

**మోత్కూర్ ( రూరల్) ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

మోత్కూరు మండలం ప నకబండ గ్రామంలో మారుమాక మమత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య శనివారం 12 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ లెనోవా ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఉపసర్పంచ్ రాధారపు మల్లేష్ కోరడంతో కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి చొరవతో మంజూరైన చెక్కును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా శ్రీనివాస్ రెడ్డి కార్యవర్గ సభ్యులు రంగరాజు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

**బీబీనగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ (అన్నవరం) గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున స్వామివారు దివ్య విమాన రథోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శి రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు గాదే కవిత, బీబీనగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్, గ్రామ సర్పంచ్ నవ శృతి అరవింద్, ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయకుమార్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ మంచాల ప్రభాకర్, వార్డు సభ్యులు మంచాల రేణుక, కడమంచి నిర్మల, పడమటి సోమారం సర్పంచ్ బద్దం అంజయ్య, పడమటి సోమారం ఉప సర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, రహీంఖాన్ గూడ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల రామారావు గౌడ్, రహీంఖాన్ గూడ మాజీ సర్పంచ్ గన్నెబోయిన సత్యనారాయణ గౌడ్, బీబీనగర్ 6 వార్డు సభ్యులు దేవరప్పుల పృధ్వీరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులునోముల రాంరెడ్డి, పంజాల బాలరాజు గౌడ్, మంచాల కుమార్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, మంచాల నరహరి, మండల నాయకులు గుదే శ్రీశైలం, కొంతం విజయభాస్కర్ గౌడ్, కనక బోయిన గోపాల్, సురకంటి సుధాకర్ రెడ్డి, కనక బోయిన రాజ మల్లేష్, జక్కి నాగేష్, దొంత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి , బద్దం బిక్షపతి, ఆల్వా లింగారెడ్డి, వాకిటి బసవ రెడ్డి, పరంకుశం, ఎండి ఉస్మాన్, రాగి జగదీష్, ఎర్రబోతు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ గుర్తింపు పొందేలా కృషి చేస్తా

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20. ప్రభాతవార్త:

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్ వ్యవస్థను ప్రభుత్వ ద్వారా గుర్తింపు పొందేలా ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా కార్పొరేషన్ లో కార్మికులకు తమ వంతు కృషి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల శాసన మండల సభ్యులు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య ఆధ్వర్యంలో ఆయనను కలిసిన కమిటీ ప్రతినిధి బృందం తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు సైదయ్య మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ హెల్త్



ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం నుండి తొలగించి ప్రభుత్వం ద్వారా వచ్చి ఏప్రిల్ నుండి పొరుగు సేవలు!! ఒప్పంద ఉద్యోగుల మాదిరిగా ఈ విధానం ద్వారా గుర్తింపు పొందేలా జీవోను విడుదల చేసేలా శాసనమండలిలో తమ పక్షాన మాట్లాడాలన్నారు. ఆయన వెంట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న బోస్సనరేష్, కోశాధికారి పత్తిపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి గొర్రె నాగరాజు తదితరులున్నారు.

## ఈ బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా బీసీల సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించడంతో పాటు చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకురావాలని కోరుతూ బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో సాగర్ రోడ్ మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో తాము అధికారంలోకి రాగానే ప్రతి ఆర్థిక సంవత్సరానికి బీసీల బడ్జెట్ ను 20 వేల కోట్లు పెంచుతామని, మహాత్మ జ్యోతిబా పూలే పేరుతో చట్టబద్ధమైన బీసీ



సబ్ ప్లాన్ తీసుకొస్తామని, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, బీసీ కులవృత్తుల ఉపాధి కోసం బడ్జెట్ కేటాయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్యరజక, లవన్ కుమార్, వెంకటేష్, సుదర్శన్,రవి,అశోక్ బాలు, సందీప్,రాజేష్ మహేష్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 15వ వార్షిక కళ్యాణోత్సవము

నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి20





మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 15వ వార్షికోత్సవము స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా శుక్రవారం ఘనంగా జరిగింది స్వామివారి కల్యాణానికి మండలంలోని భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణులైన వార్యులు తమ తమమొక్కులను తీర్చుకున్నారు. కళ్యాణ అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. మహా అన్నదానానికి పట్టణంలోని ప్రజలు, మండలంలోని భక్తులు అనేకమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ జెడ్పిటిసి రామేశ్వర్ మట్టారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాణి రమేష్, ఉన్నం చిన్న వీరయ్య,మాజీ ఎంపిటిసి సరితా మధు, మాజీ సర్పంచ్ బొల్లం బాలయ్య, సీతారాములు, ప్రభాకర్, పూజారులు అశోక చార్యులు బ్రహ్మచారి, మధు చారి , కాలే వసంతరావు, రాములు చారి, జాజం పీరయ్య కట్ట పద్మ నరసింహారావు, విశ్వబ్రాహ్మణులు బ్రహ్మంగారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన సూటికేసును అప్పగించి నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ .

హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 20



దొరికిన సూటికేసును అప్పగించి ఆటో డ్రైవర్ నిజాయితీని చాటుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెళితే.. నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లికి గ్రామానికి చెందిన కొక్కు సత్యం అనే వ్యక్తి శుక్రవారం మధ్యాహ్నం అందాజ రెండు గంటల సమయంలో తన వ్యక్తి గత పని మీద తిరుమలగిరి సాగర్ మండలం రంగుండ్ల గ్రామానికి చెందిన ఆంబోతు హిరియానాయక్ ఆటో లో ఎక్కి హాలియాకు వచ్చాడు. సత్యం తన సూట్ కేసును ఆటోలో మరిచిపోయి ఆటో దిగి హాలియా సెంటర్లో బస్సు ఎక్కి మల్లేపల్లి కి వెళ్ళిపోయాడు. సదరు ఆటోడ్రైవర్ ఆంబోతు హిరియానాయక్ ఆటో లో దొరికిన సూట్ కేసును పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి హాలియా ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ యాదయ్య కు అప్పగించారు. సూట్ కేసులో రూ. లక్ష నగదు, ఒక తులం బంగారం ఉంది. వెంటనే హాలియా పోలీసులు స్పందించి సదరు కొక్కు సత్యం ను పిలిపించి నగదు, తులం బంగారం ఉన్న సూటి కేసును తిరిగి అప్పగించారు. సదరు ఆటో డ్రైవర్ హిరియానాయక్ నిజాయితీని హాలియా సీఐ దేవిరెడ్డి సతీష్రెడ్డి, ఎస్ఐ బండి ప్రశాంత్ , సిబ్బంది, స్థానికులు అభినందించారు.

## ఎమ్మెల్యే సహకారంతో 20 ఏళ్ల విద్యుత్ కష్టాలకుమోక్షం

నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి20



మండలంలోని రేగులగడ్డ గ్రామపంచాయతీకి 20 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల శుక్రవారంతో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీ రెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ గుణ నాయక్ (కిషోర్ ) చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. రేగుల గడ్డ గ్రామంలో ప్రత్యేక కరెంట్ లైన్ ఏర్పాటు చేయడంతోపాటు కొత్త స్తంభాలు మరియు వాటి కొత్త వైర్లు ఏర్పాటు చేయడం జరిగింది రామ్ నగర్ తండాలో కొత్త లేని ఏర్పాటు చేయడం జరిగింది.. సమస్య గురించి చెప్పగానే వెంటనే స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే విద్యుత్ అధికారులకు ఆదేశించడం జరిగింది. ఎమ్మెల్యేకు . గ్రామ సర్పంచ్ కిషోర్ నాయక్ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ డి ఈ శ్రీనివాస చారి, ఏడి తిరుపతయ్య ,ఏఈ శరత్ కుమార్, లైన్మెన్ మురళి నాయక్ సిబ్బంది మధు చారి తదితరులు పాల్గొన్నారు




## చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణకు ఘన సన్మానం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ గా చిలుకూరి సుధా బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైన తదుపరి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులకు, మంత్రులకు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు చెప్పడంతో పాటు వారిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ కౌన్సిలర్ ఇంటికి చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ నేరుగా వెళ్లి కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అందులో భాగంగా 36వ వార్డు కౌన్సిలర్ ఆరిఫా అబ్దుల్లా ఇంటికి వెళ్లి పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆరిఫా అబ్దుల్లా ఆధ్వర్యంలో చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణకు శాలువలు, పూలమాలతో ఘనంగా సత్కరించి సీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో షేక్ పాదుల్లా, రజాక్ హుస్సేన్, మస్తాన్, ఇమామ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మిర్యాలగూడ స్వర్ణకారుల సంఘం మాజీ అధ్యక్షులు, సీనియర్ నేతలు, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున వివిధ వార్డుల నుంచి పోటీ చేసి కౌన్సిలర్ గా ఎన్నికైన స్వర్ణకారుల సంఘం సభ్యులను శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని 27వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ గా గొట్టిముక్కల ఝాన్సీ లక్ష్మణ్, 36 వార్డు కౌన్సిలర్ ఆరిఫా అబ్దుల్లాలను సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్లా, లక్ష్మణ్ లను శాలువాలు పూలమాలలతో బోకేలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు గుంటోజు మధు, ప్రధాన కార్యదర్శి చిలుకూరి అశోక్, కోశాధికారి బ్రహ్మచారి, చల్లటి నరసింహాచారి, పరిపూర్ణాచారి, జిల్లపల్లి సంతోష్, షేక్ జిలాని, సైదాచారి, కిరణ్, మస్తాన్, పెద్ద మధు, ఎస్.కే. భాష, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతకు అభినందనలు



మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన సీఎం కప్ బ్యాడ్మింటన్ జిల్లా స్థాయి ఫైనల్ పోటీల్లో విజేతలను శుక్రవారం కే ఎల్ ఎన్ జూనియర్ కళాశాల నిర్వాహకులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ టీమ్ కు కెప్టెన్ గా ఎంపికైన భవ్యశ్రీ తో పాటు రన్నింగ్ లో తృతీయ బహుమతి సాధించిన శ్రీనివాస్ లను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, డైరెక్టర్లు నరేందర్ రెడ్డి ,పీఎల్ ఎ న్ రెడ్డి ,హనుమంత రెడ్డి లు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌తో రైతుల అగచాట్లు

## సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** యూరియా యాప్ తో రైతులు తీవ్ర అగచాట్లకు గురవుతున్నారని ఈ యాప్ నుతొలగించి రైతుల ఇబ్బందులను తీర్చాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారం ఆయన నేరేడుచర్లలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షుడు మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్య తో కలిసి మాట్లాడుతూప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిఎసిఎస్ కేంద్రాల అధికారులు సమయం కేటాయించి బుకింగ్ చేస్తున్నారని, ఆ సమయంలో ఓటిపిలు పంపి సబ్మిట్ చేసే సమయానికి నిల్వలు సున్నా చూపుతున్నాయని సెకన్ల సమయంలోనే యూరియా నిల్వలు ఖాళీ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారురైతులు సెల్ ఫోన్లు పట్టుకొని యాప్ అర్థం కాక దిక్కులు చూస్తున్నారని గత ఖరీఫ్ లో కూడా యూరియా కోసం రైతులు నానా అవస్థలు పడ్డారని ఇప్పుడు యాప్ పెడితే ఇబ్బందులు తగ్గుతాయని భావిస్తే రబీ సీజన్లో కూడా రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారని నిమిషాల్లోనే యూరియా అయిపోతుందని దిక్కు తోచని రైతులు ధర్నాలకు రాస్తారోకోలకు దిగుతున్నారని నిరక్షరాస్యులయిన రైతులు యాప్ విధానాన్ని అర్థం చేసుకోలేక కష్టాలు పడుతున్నారని అందువల్ల రైతులకు సరిపడా యూరియాను పిఎసిఎస్ కేంద్రాల్లో రైతాగానికి అందుబాటులో ఉంచి వారి ఇబ్బందులు తొలగించాలని కోరారు

# సేవాలాల్ జయంతిని అధికారికంగా వెంటనే నిర్వహించాలి



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా వెంటనే నిర్వహించాలని గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నగేష్ రాథోడ్ కోరారు. శుక్రవారం హుజూర్ నగర్ ఆర్డిఓ వీ శ్రీని వాసులను గిరిజన బంజారా లంబాడి, కుల సంఘాల నాయ కులు కలిసి సేవాలాల్ జయంతి నిర్వహణ గూర్చి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సేవా లాల్ జయంతిని ఫిబ్రవరి నెల లో అధికారికంగా నిర్వహిస్తా రని కానీ ఈ ఏడాది ఫిబ్రవరి 15 వరకు ఎలక్షన్ కోడ్ ఉన్నందున అధికారులు సేవాలాల్ జయంతిని నిర్వహించ లేకపోయారని ఎన్నికల కోడ్ ముగిసినందున సేవాలాల్ జయంతిని ఇప్పుడు వెంటనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతి నిర్వహించేందుకు మన నియో జకవర్గానికి రూ 4.46 లక్షలు కేటాయిస్తుందని అన్నారు. ఈ సంవత్సరం సేవాలాల్ జయంతి ని అధికారికంగా నిర్వహించ కుండానే నిధులను దుర్విని యోగం చేయాలనీ కొంతమంది రాజకీయ నాయకులు కుటిల ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిం చారు. గిరిజన ప్రజల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ జయంతిని నిర్వహించుటకు వెంటనే తేదిని ప్రకటించాలని ఆర్డిఓ ను అభ్యర్థించగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అనుమతి రాగానే సేవాలాల్ జయంతి నిర్వహణ తేదిని ప్రకటిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బానోతు వెంకట్రాం నాయక్, గిరిజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు వెంకటేశ్వర్లు నాయక్,మాలోత్ నాగు నాయక్, నారాయణ నాయక్, భూక్యా ఉపేందర్ నాయక్, భూక్య నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీస్వయంభూ శివలింగమునకు ఘనంగా జలాభిషేకములు

**మేళ్ళచెర్వు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవముల బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర ముగింపు కార్య క్రమములో భాగంగా శుక్రవారం శ్రీస్వయంభూ శివలింగమునకు తొలుత జలాభిషేకములు తదుపరి పాలాభిషేకములు కళ్యాణమహోత్సవ, బ్రహ్మోత్సవ ముగింపు పూజాకార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. సాంఘీక, పౌరాణిక, డ్రామాలు, నాటకములు, నాటక ప్రదర్శనలు, ఏకపాత్ర, ప్రదర్శనలు, భజన కోలాటముల పోటీలు, ఎదులపందెములు, ఆటలపోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు గతములో కన్న గొప్పగా, ఉత్సాహభరితంగా జరిగాయి. ఎద్దుల పందెముల సీనియర్ విభాగములో హుజూర్ నగర్ కు చెందిన సుంకి సురేందర్ రెడ్డి ఎద్దులు ప్రథమస్థానం సాధించి ట్రాక్టర్ బహుమతిని దక్కించుకున్నాయి. కడప జిల్లా, ప్రొద్దుటూరు మండలం, కల్లూరు గ్రామానికి చెందిన పెరుమాళ్ళ శివక్రిష్ణ యాదవ్ ఎద్దులు ద్వితీయస్థానం సాధించి 1లక్షా 50 వేల రూపాయల బహుమతిని దక్కించుకున్నాయి. కడప జిల్లా, ప్రొద్దుటూరు మండలం, చౌటపల్లి గ్రామానికి చెందిన మార్తాల చంద్రఓబూల్ రెడ్డి ఎద్దులు తృతీయస్థానం సాధించి 1లక్ష రూపాయల బహుమతిని దక్కించుకున్నాయి. జూనియర్ విభాగములో అనంతపురం జిల్లా శింగనమల మండలం చక్రాయిపేట గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి గిత్తలు ప్రథమస్థానం సాధించి బుల్లెట్ బహుమతిని దక్కించుకున్నాయి. మహిళా కబడ్డీ పోటీలలో విజయనగరం జట్టు ప్రథమస్థానం సాధించి 1లక్ష రూపాయల బహుమతిని దక్కించుకున్నారు. వైజాగ్ జట్టు ద్వితీయస్థానం సాధించి 70వేల రూపాయల బహుమతిని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, యస్ఐ పరమేష్, వేదపండితులు కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ, శివవిష్ణువర్ధన్ శర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణశర్మ, సాయిమహేశ్ శర్మ, ధర్మకర్తలు వరగాని నాగరాజు, బీసం రామసైదులు, కందుల రాజారావు, ముడెం శ్రీనివాసరెడ్డి, బారెడ్డి వెంకటరెడ్డి, ముడెం అంజిరెడ్డి, బుస్సా రామారావు, వేముల వెంకటనారాయణ, సంగెం రామక్రిష్ణ, బేతా రవీందర్ రెడ్డి, చినపంగు దేవమణి, మక్కా యలమంద, బాణోతు లక్ష్మా, కూన్ రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి తో పాటు జాతర కమిటీల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల బహుకరణ



**నేరేడుచర్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోనిపిఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు విశ్రాంత హిందీభాషోపాధ్యాయులు మాడభూషిని నరసింహా చార్యులు ఆయన సతీమణి, కీ.శే. మాడభూషని ఆండాళమ్మ జ్ఞాపకార్థం 10,000 రూపాయ ల విలువగల సీలింగ్ ఫ్యాన్ల ను విరాళంగా అందజేశారు, ఈ సందర్భంగా నరసింహచార్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల మెరుగైన విద్య, క్రమశిక్షణలకై ప్రత్యేకదృష్టి సారించా లన్నారు, పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, సహో పాధ్యాయులు ఎన్ నరసింహారావు, కురువెల్ల శ్రీనివాసరావు తనకు శిష్యులని గుర్తుచేసుకున్నారు




# సమ భావన సంఘాల సమావేశ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**నేరేడుచర్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ నున్న సమ భావన సంఘాల సమావేశ భవన నిర్మాణానికి శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి సర్పంచ్ నరసింగ సోములు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఇరుగంటి నాగరాజు, ఏపీవో శేఖర్, ఆర్.ఎం. శివప్రసాద్ ఏపీఎం సప్పిడి శ్రీను, సిసి ఎల్లయ్య, వల్లంశెట్ల లచ్చయ్య, మాజీ సర్పంచ్ మర్రి నాగేశ్వరరావు, పల్నాటి మురళి, గ్రామ సమభవన సంఘాల లీడర్లు పోనుగంటి శారద, పారుపల్లి కళ్యాణి, సిద్ధపంగ ప్రమీల, సావిత్రి, ఫరీనా సిద్ధపంగా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకులను ప్రశాంతంగా జరుపుకోవాలి

## తహశీల్దార్ సురగి సైదులు



**నేరేడుచర్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** ముస్లీం లకు అతి పవిత్రమైన రంజాన్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులు అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాలకు చెందిన ముస్లీం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదులు వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యుత్ సౌకర్యం సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. సమావేశంలో నేరేడుచర్ల, గరిడేపల్లి ఎంపీడీఓలు సోమసుందర్ రెడ్డి, సరోజ, తహశీల్దార్లు నలబోలుస్రవంతి, కమలాకర్, నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్, మున్సిపల్ కమీషనర్ చెన్నబోయిన నాగరాజు, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభ చార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాల్గవరోజు కొనసాగిన శిక్షణ తరగతులు

తుర్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు నాల్గవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలను అభివృద్ధిపరిచి అనేక అంశాల గురించి నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామానికి వచ్చే నిధులతో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్ ,పవన్ కుమార్ ,గణేష్ ,జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## తహసిల్దార్ గా రవికుమార్ బాధ్యతలు స్వీకరణ

తుర్కపల్లి ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతన తహసిల్దార్ గా రవికుమార్ శుక్రవారం బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## గుట్టలో చికెన్ మార్కెట్ ను తనిఖీ చేసిన ఎస్ఐ

యాదగిరిగుట్ట ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):



యాదగిరిగుట్ట లోని చికెన్ మార్కెట్ ను స్థానిక ఎస్సై యాదయ్య ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఇందులో భాగంగా చికెన్ మార్కెట్లో కెమెరాలు ఏర్పాటు చేయాలని మార్కెట్లోని వ్యాపారస్తులకు సూచించారు మార్కెట్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని వ్యాపారస్తులకు ఆదేశించారు. ఇన్ని సంవత్సరాలైనా చికెన్ మార్కెట్లో ఎటువంటి కెమెరాలు అమర్చకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కెమెరాలను అమర్చు కోవాలని ఆయన సూచించారు. చికెన్ మార్కెట్లో రాత్రిపూట ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరించిన యెడల స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన స్థానికులను కోరారు. చికెన్ మార్కెట్ కు వచ్చిన యాత్రికులతో ఎటువంటి గొడవలు తగాదాలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు.

## ప్రోటోకాల్ పాటించని ఏవో పై చర్యకు డిమాండ్



రాజాపేట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాజాపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని టీఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘునాథపురం సర్పంచి పల్లె సంతోష్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 19వ తేదీన రాజపేట రైతు వేదికలో జరిగిన సమావేశం కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని తలపించిందని విమర్శించారు. నేషనల్ మిషన్ ఆన్ నేచర్ ఫార్మింగ్ శిక్షణ ధ్రువీకరణ పత్రాల పంపిణీ రైతుల ప్రత్యేక సమావేశానికి కాంగ్రెస్ నాయకులను వేదిక పైకి ఆహ్వానించడం సబబు కాదన్నారు. కాంగ్రెస్ నాయకుల మెప్పు పొందేందుకు ఇలాంటి అప్రజాస్వామిక విధానాలు కాకుండా ప్రభుత్వ పథకాలాన్ని మండలంలోని అర్హులైన రైతులందరికీ సకాలంలో అందేలా ఏవో పద్మజ కృషి చేస్తే బాగుంటుందని పల్లె సంతోష్ అన్నారు. రఘునాథపురం రైతు వేదికలో ఏర్పాటు చేయాల్సిన సమావేశం రాజాపేట రైతు వేదికలో ఏర్పాటు చేయడం లో అంతరార్థం ఏమిటని పల్లె సంతోష్ గౌడ్ ఏవో ను ప్రశ్నించారు. ఈ విషయంపై ఏవో పద్మజను వివరణ అడిగే ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు.

## యాదగిరిగుట్ట ప్రాథమిక వైద్యశాలని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

యాదగిరిగుట్ట ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త ):



యాదగిరిగుట్ట లోని ప్రాథమిక వైద్యశాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆసుపత్రిలోని నర్సులను వైద్యులను సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో డాక్టర్ , మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా లేదా అంటూ రిజిస్టర్ చెక్ చేశారు. రోజు ఒపి కి ఎంత మంది వస్తున్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు . వైద్యశాలకు వచ్చే రోగులు ప్రతిరోజు ఎక్కువగాఏ సమస్య తో వస్తున్నారు అని ఆయన అడిగి తెలుసు కున్నారు, ఈ వైద్యశాలలో అన్ని వ్యాధులకు తగినటువంటి మెడిసిన్స్ అన్ని సరిపోను అందుబాటులో ఉన్నాయ అని అడిగి వైద్యులను తెలుసుకున్నారు. గత నెలలో ఈ ఆసుపత్రి లో ఎన్ని డెలివరీలు జరిగాయి, అందులో నార్మల్ డెలివరీ ఎన్ని అయ్యాయి అని ఆయన సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఆసుపత్రిలో ఇటీవల నార్మల్ డెలివరీ జరిగిన గర్భిణీ స్త్రీ కి ఫోన్ చేసి పుట్టిన బిడ్డ ఆరోగ్యం ఎలా ఉంధమ్మా ఎంత బరువు లో పుట్టారు అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో డాక్టర్ మరియు సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచనలు ఇచ్చారు. ఈ ఆస్పత్రిలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కూడా లేవని చెప్పారు.

## గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం



తుర్కపల్లి,(మోటకొండూర్), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎం పీ డీ ఓ ఇందిరా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని ఎం ఆర్ సి భవనంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు తొలి విడతలో ఏర్పాటు చే సిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధి పనుల పర్య వేక్షణ, గ్రామ సభలో పాల్గొనడం, ప్రజల సమస్యలు పరిష్కరిం చడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని తెలిపారు. శిక్షణ ద్వారా వార్డు స భ్యులకు బాధ్యతలు, అధికారులు,పరిపాలనా విధానం, ప్రజలతో సమర్థవంతమైన కమ్యూనికేషన్ పారదర్శక పాలన పై అవగాహన కలుగు తుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను వార్డు సభ్యులు సద్వి నియోగం చేసుకో వాలని సూచిం చారు.మొదటి విడత లో భాగంగా 17 వ తేదీ నుండి 21వ తేదీ వరకు మొత్తం 20 గ్రామ పంచాయతీల నుండి 85 మంది పాల్గొన్నట్లు తెలిపారు. రెండవ విడత ఈ నెల 23 నుండి 27 వ తేదీ వరకు మిగతా 85 మంది వార్డ్ సభ్యులు ఇదే ప్రాంగణం లో శిక్షణ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కిషన్, సూపర్ ఉండిండి యశోద, ట్రెనింగ్ అధికారులు జమ్మానాయక్, సంతోష్ రెడ్డి, చక్రధర్, భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు నూతనంగా గెలుపొందిన వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం కోసమే టాలెంట్ టెస్ట్

తుర్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను రాయాలని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే టాలెంట్ టెస్టులను నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పస్నాపత్రాలను సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్వాతంత్రం ప్రజాస్వామ్యము సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులతో సమస్యలే కాకుండా, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక వెలికి తీయడం కోసం నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు బిక్షం, మాధురి సుజాత, మధుకర్ విశ్వేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు




## నూతన చౌక ధరల దుకాణం మంజూరు చేయాలని వినతి,

రాజాపేట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

రాజపేట మండలం మల్ల గూడెం గ్రామంలో నూతన చౌక ధరల దుకాణం మంజూరు చేయాలని సర్పంచ్, గ్రామస్తులు యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. మల్ల గూడెం గ్రామంలో 500 జనాభా ఉన్నప్పటికీ ప్రభుత్వ చౌక ధరల దుకాణం లేకపోవడంతో నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాముకుంట కు వెళ్లి తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామం నుంచి వెళ్లడానికి రోడ్డు కూడా సరిగా లేదని తెలిపారు. వెంటనే రేషన్ షాపు మంజూరు చేసి గ్రామస్తుల ఇబ్బందులను తీర్చాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సర్పంచ్ జన్న పల్లి బాలరాజు రెడ్డి, గ్రామస్తులు సిహెచ్ అంజిరెడ్డి, జి మల్లేష్, జి రాజు, జి బ్రహ్మయ్య, నరసయ్య, ఐలయ్య, ఉపేందర్, కనకయ్య, నాగరాజు, లక్ష్మి, జహంగీర్, కవిత, సాయిలు, రెడ్డబోయిన రాజు నీల రాములు జహంగీర్ గొడుగు బ్రహ్మయ్య కనకయ్య తదితరులు ఉన్నారు. వచ్చేనెల నుండి మల్లగూడెంలో రేషన్ షాపు ఏర్పాటుకు కలెక్టర్ హామీ ఇవ్వడంతో సర్పంచి జన్నపల్లి బాలరాజు రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

## వాటర్ ఫిల్టర్ ప్రారంభం

రాజాపేట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాజాపేట మండలంలోని బసంతపురం గ్రామంలో సర్పంచ్ మెండు రత్నమాల వాటర్ ఫిల్టర్ను శుక్రవారం ప్రారంభించారు. ఎన్నికల లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు గ్రామస్తులకు ఉచిత నీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుళ్లపల్లి రాజు, వార్డ్ సభ్యులు మెండు ఉపేందర్ రెడ్డి, వడ్లకొండ మాధవి, గంధమల్ల కవిత, ముల్కలపల్లి రమేష్, వడ్లకొండ రాములమ్మ, ఎంబీర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి, గంధమల్ల బాలకృష్ణ, మెండు మధుసూదన్ రెడ్డి,భీమగాని భూదయ్య, గుళ్లపల్లి స్వామి, గుళ్లపల్లి శ్రీను, మెండు మెండు మహేందర్ రెడ్డి,మెండు వెంకట్ రెడ్డి, గుళ్లపల్లి, లక్ష్మీనర్సయ్య, మెండు ప్రశాంత్ రెడ్డి, మెండు సాయికుమార్ రెడ్డి, గుళ్లపల్లి వినయ్, జంగిటి మహేష్, గుళ్లపల్లి వెంకటేష్,జంగిటి సాయి,మెండు సాయి రెడ్డి వడ్లకొండ సురేష్, వడ్లకొండ మహేష్, వడ్లకొండ శివ, తడూరి కిషోర్,చింతలపల్లి సాయి,ముల్కలపల్లి సాయిరాం, పిల్లిట్ల మహేందర్,పిల్లిట్ల సింహాద్రి పాల్గొన్నారు.

## లక్ష్మిమక్కపల్లి లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

రాజాపేట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. ఎస్సీ సబ్ ప్లాన్, ఎన్ఆర్ఈజీఎస్ ల ద్వారా 13 లక్షల రూపాయల తో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల రాజయ్య ఉపసర్పంచ్ సిద్దులు గ్రామపంచాయతీ కార్యదర్శి స్వర్ణ, కాంట్రాక్టర్ చిన్ని సత్యనారాయణ, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ల బ్రోచర్ ఆవిష్కరణ

ఆలేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :



ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026 27 సంవత్సరానికి ప్రవేశాలు కోరుతూ కళాశాల దోస్త్ కమిటీ తయారు చేసిన బ్రోచర్ను కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా విద్యార్థుల ప్రవేశాలకు ప్రధాన చార్యులు అధ్యాపక బృందం అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని అభినందించారు విద్యార్థులు తల్లిదండ్రులు ఆలేరు కళాశాలలోని ప్రవేశానికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారామ్, దోస్త్ కమిటీ కన్వీనర్ నందకుమార్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు

# శ్రీ సంతోషి మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త్రీ**

సంతోషి మాత అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాధి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఇటీవల సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకార చేసిన సందర్భంగా దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ తో కలిసి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన మహా హారతి, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. శ్రీ సంతోషిమాత దేవాలయ అభివృద్ధి కొరకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఘనంగా



సన్మానించింది. అంతకుముందు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారుఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవాధ్యక్షులు నూక వెంకటేశం గుప్త అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు సోమ శ్రీశైలం, తాళ్లపల్లి రామయ్య కమిటీ సభ్యులు దేవరశెట్టి సోమయ్య, గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి బాలచంద్రుడు, బజ్జూరి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీకాంత్, కక్కిరేణి పద్మ, తెడ్ల పల్లవి, శివ ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, గుండా వెంకన్న దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.
.

# నూతనకల్ మండల కేంద్రంలో కోతుల బెడదకు చెక్

**నూతనకల్... ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.**

.గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ మండల కేంద్రంలో కోతుల బెడదను తగ్గించే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలో కోతుల సంచారం అధికమై ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది.ఇళ్ల పైకప్పులపైకి ఎక్కడం, దుకాణాల ముందు ఉంచిన సరుకులను లాగేయడం, చిన్నారులను భయపెట్టడం వంటి ఘటనలు తరచూ చోటుచేసుకోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలు ప్రస్తావించిన ప్రధాన సమస్యలలో కోతుల బెడద ఒకటిగా నిలిచింది. అప్పట్లో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో తన సొంత ఖర్చులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కోతులను వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,“గ్రామ ప్రజల భద్రత



మా ప్రథమ ప్రాధాన్యం. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా బాధ్యత. కోతుల బెడద పూర్తిగా తగ్గే వరకు చర్యలు కొనసాగిస్తాం,” అని తెలిపారు.గ్రామస్థులు సర్పంచ్ చర్యలను అభినందిస్తూ సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఎస్సై నాగరాజు పంచాయతీ కార్యదర్శి శర్మ కారోబార్ సంబయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత

**మద్దిరాల ఫిబ్రవరి20ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని కస్తూరిభాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం లో ఇంటర్ చదువుతున్న విద్యార్థినిలకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన మాదాసు గణేష్ సహకారంతో ఇంటర్ మొదటి సంవత్సరం 40మంది,ద్వితీయ సంవత్సరం చదువుతున్న 40మంది విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీచేశారు.అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు అశోక్ యాదవ్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకొని ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత తెచ్చుకొని, ఈ కళాశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని



కోరారు గత రెండు సంవత్సరాలుగా ఈ పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేయడం జరుగుతుందిఅన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుభాషిణి ,ఉపాధ్యాయులు షాహెరా, రాజేశ్వరి, ధనలక్ష్మి ్మ అశోక చక్రవర్తి ఫౌండేషన్ సభ్యులు పులిగిల్ల లింగయ్య, బోల్క సైదులు,మహేష్ గౌడ్,వల్లపు మధుసుదన్, చందు తదితరులు పాల్గొన్నారు

# ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి

**మోతె, ఫిబ్రవరి 20 ప్రభాత వార్త..**

ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రంలోని బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు సూర్యాపేట డిపో మేనేజర్ వి. సునీత తెలిపారు. శుక్రవారం ఆమె మండల కేంద్రంలోని బస్టాండ్‌ను సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. టాయిలెట్ సదుపాయాలతో పాటు బస్టాండ్ చుట్టూ ప్రహరీ గోడను నిర్మిస్తున్నామని తెలిపారు. బస్టాండ్ ఆవరణలో ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రయాణికులు ఎక్కడపడితే అక్కడ బస్సులు ఆపకుండా నేరుగా బస్టాండ్‌కు వచ్చి బస్సులు ఎక్కాలని సూచించారు. ప్రయాణికుల



సంఖ్య పెరిగితే బస్టాండ్‌లో స్టాల్స్ ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ సౌకర్యాలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోసపాటి అనురాధ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలి

**మోతె, ఫిబ్రవరి 20 ప్రభాత వార్త..**

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంపురం తండ గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోతె మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, ఏలూరు వెంకటేశ్వరరావు, నవీల రామకోటి, మాజీ ఎంపీటీసీ కవిత మహేందర్, ముంత నరేష్, వెంకటేష్, సాజ్యా నాయక్, బాలు, రాంబాబు, దేవ సురేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.



## సూర్యాపేట వార్త



# వననర్సరీలో మొక్కల పెంపకం ముమ్మరం చేయాలి

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**



మండలంలోని అన్ని గ్రామాల వననర్సరీల్లో మొక్కల పెంపకం పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో పల్లపు ఝాన్సీ సూచించారు. శుక్రవారం రామన్నగూడెం వననర్సరీలో పండ్ల మొక్కలు, గింజలు నాటే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్నతో కలిసి ఆమె పాల్గొన్నారు.వచ్చే వనమహోత్సవ సీజన్‌కు అవసరమైన మొక్కలను ముందుగా సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో పీఏ దీపికా, ఉపసర్పంచ్ లింగంపల్లి రవిందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు మాగి మీనాక్షి , మర్రి లతీఫ్, గంట రవి, ముచ్చపోతుల సరిత రామకృష్ణ, తవిటి సైదులు, శారద నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నా మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత



**. సూర్యాపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

నూతన మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ వెంట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడి నరసయ్య, రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పోతు భాస్కర్ ఉన్నారు .

# ఎమ్మెల్యే సహకారంతో 20 ఏళ్ల విద్యుత్ కష్టాలకుమోక్షం

**నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి20**

మండలంలోని రేగులగడ్డ గ్రామపంచాయతీకి 20 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల శుక్రవారంతో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీ రెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ గుణ నాయక్ (కిషోర్ ) చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. రేగుల గడ్డ గ్రామంలో ప్రత్యేక కరెంట్ లైన్ ఏర్పాటు చేయడంతోపాటు కొత్త స్తంభాలు మరియు వాటి కొత్త వైర్లు ఏర్పాటు చేయడం జరిగింది రామ్ నగర్ తండాలో కొత్త లేని ఏర్పాటు చేయడం జరిగింది.. సమస్య గురించి చెప్పగానే వెంటనే స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే విద్యుత్ అధికారులకు ఆదేశించడం జరిగింది. ఎమ్మెల్యేకు . గ్రామ సర్పంచ్ కిషోర్ నాయక్ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ డి ఈ శ్రీనివాస చారి, ఏడి తిరుపతయ్య ,ఏఈ శరత్ కుమార్, లైన్మెన్ మురళి నాయక్ సిబ్బంది మధు చారి తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ డంపింగ్ యార్డును సందర్శించిన కమిషనర్



చౌటుప్పల్, ఫిబ్రవరి 20ప్రభాతవార్త,

చౌటుప్పల్‌పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయంగా నిర్మూలించడమే లక్ష్యంగా చౌటుప్పల్ మున్సిపల్ యంత్రాంగం అడుగులు వేస్తోందని మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం సభ్యులు స్పష్టం చేశారు. శుక్రవారం గోల్డెన్ ఫారెస్ట్ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు కొసనం ఆకాష్ రెడ్డి, పిల్లలమర్రి మధుసూదన్, ఉడుగు జ్యోతి రమేష్ లు పరిశీలించారు. అదేవిధంగా బయో మైనింగ్ ప్లాంట్ ను పరిశీలిం చారు. గత కొన్నేళ్లుగా పేరుకుపోయిన పాత వ్యర్థాలను (లేగసీ వేస్ట్) శాస్త్రీయంగా వేరు చేసి భూమిని పునరుద్ధరించే బయో మైనింగ్ ప్రక్రియను కమిషనర్ వారికి వివరించారు. ఈ ప్లాంట్ ద్వారా చెత్తను (3) మూడు రకాలుగా వేరు చేసి, పర్యావరణానికి హాని కలగకుండా ఎలా నిర్మూలిస్తారో కౌన్సిల్ సభ్యులకు ప్రత్యక్షంగా చూపించారు. రోజుకు సుమారుగా 150 టన్నుల వరకు శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువును తయారు చేసుకోవచ్చుని, క్షేత్రస్థాయిలో ఇబ్బంది అయినా సరే పట్టణంలోని ఇళ్ల నుంచి తడి చెత్తను, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని కమిషనర్ అధికారులను, స్వచ్ఛ ఆటో డ్రైవర్లను ఆదేశించారు. పొడి చెత్త సేకరణ, రీసైక్లింగ్ కోసం డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ నీ ఏర్పాటు చేసుకోవలసి ఉన్నదని, దాని ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వారికి నొక్కి చెప్పారు. అందుకోసమే లింగోజిగూడెంలో నిర్మాణానికై ప్రతిపాదనలు పెట్టామని, శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనలు, అనుమతితో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ప్లాస్టిక్, గాజు, ఇనుము వంటి పునర్వినియోగం అయ్యే వస్తువులను వేరు చేయడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం రావడంతో పాటు పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. "మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి కౌన్సిలర్, పౌరుడి భాగస్వామ్యం అవసరం అని, వ్యర్థాల నిర్వహణలో ఆధునిక పద్ధతులను పాటిస్తూ చౌటుప్పల్‌ను ఆదర్శంగా నిలుపుతామని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ మాట్లాడుతూ పాలక వర్గం, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని, పట్టణ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఒకటో వార్డ్ కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి, 19వ వార్డ్ కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ లు మాట్లాడుతూ తడి చెత్త సేకరణతో బయోగ్యాస్ ప్లాంటు, పనికిరాని ప్లాస్టిక్ కవర్లతో బయో పెట్రోల్ లను తయారు చేసే దిశలో ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, బయోమైనింగ్ సాగర్ మోటార్స్ కార్మిక బృందం పాల్గొన్నారు.

## కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన బత్తుల వాణి విప్లవ్ గౌడ్

చౌటుప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త,

చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ గా బత్తుల వాణి విప్లవ్ గౌడ్ శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట రామిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఇన్చార్జి బాలు మహేంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. యొక్క కార్యక్రమంలో



13వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. అనంతరం వార్డులో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహానికి గృహ ప్రవేశం చేయించారు. పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలంటే ఆడపిల్లలు బాగా చదువుకోవాలి

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:



బాల్య వివాహాలను అరికట్టాలంటే ఆడపిల్లలు బాగా చదువుకొని అన్ని రంగాలలో ముందుండాలని అనుముల మండల తహసీల్దార్ రఘు, సిడిపిఓ విజయలక్ష్మి ్మ అన్నారు. శుక్రవారం అనుమల మండల పరిషత్ కార్యాలయంలో మండల బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో బాల్యవివాహాలు, ఫోక్స్ ఆకట్, అక్రమ దత్తత, స్కూల్ డ్రాప్ అవుట్ ఎజెండాలపై కమిటీని ఏర్పాటు చేసుకొని మాట్లాడారు. అదేవిధంగా తిరిగి మార్చి 13వ తేదీ లోపు ఎలాంటి సమస్యలు వచ్చిన చర్చించి జిల్లా డివిజన్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లలపై వివక్ష లేకుండా చూడాలని, అన్ని జడ్.పి.హెచ్.ఎస్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆడపిల్లలు చదువును మధ్యలో ఆపివేయా వద్దని ఎక్కడైనా ఎవరికైనా బాల్య వివాహాలు జరిపిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1098కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిడిఓ లక్ష్మారెడ్డి, హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లీగల్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, సరిత, మండల మహిళా శక్తి సాధికారత శ్రీదేవి, సిసి సైదయ్య, మహేష్, కేజీబీవీ ప్రిన్సిపల్ హైమావతి, టీచర్స్ సుజాత, అనూష, బేబీ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదం బారిన పడిన కుటుంబానికి చేయూత

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:

చిన్న అనుముల కి చెందిన గుర్రం సునీత ఇల్లు అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా కాలిపోయింది. కుట్టు మిషన్ తో జీవనధారం సాగించే సునిత అనుకొని అగ్నిప్రమాదంతో సర్వం పొగొట్టుకోని దాతల సహాయం కోసం విజ్ఞప్తి చేయడంతో అమీర్ అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల రోజుల కిరాణం సరుకులు, బియ్యం, కూరగాయలు అందించిన ఫౌండేషన్ సభ్యులు గడ్డం రమణయ్య ఏడుకొండలు గౌస్ బాబ. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకూ ఆనారోగ్యంతో భాదపడుతున్నా నిస్సహాయులకి నిస్వార్థంగా చేయూత ఇచ్చేందుకు అమీర్ అలి ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఏడు కొండలు మాట్లాడుతూ మా వంతు చిరు సహాయం చేయ్యగలిగాం, వివిధ సేవా సంస్థలు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ఆడబిడ్డ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం:

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20



: సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ మిర్యాలగూడలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిది నుండి మంజూరైన 14, 71,000 ల చెక్కులను పంపిణీ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి, ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న పేదలు అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రమావత్ రవికుమార్ నాయక్, చల్ల కోటేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ జలీల్, కృష్ణ నాయక్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త,

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 8వ వార్డులో పోచంపల్లి పద్మదేవరాజ్ కు మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గత కొద్ది నెలాలుగా నిర్మాణంలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇల్లు శుక్రవారం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి ్మ లింగస్వామి చేతుల మీదుగా గృహప్రవేశం చేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ మా సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అయిందని తెలంగాణ ప్రభుత్వనికి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి ్మ లింగస్వామి మాట్లాడుతూ అర్హులైనటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తెలంగాణ ప్రభుత్వం, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రహీమ్ షరీఫ్, మాజీ వార్డ్ సభ్యులు ఎండి ముస్తఫా ఖాన్, గోల్లూరి గణేష్ సాగర్, కేశెట్టి దశరథ, గ్రామ వార్డ్ సభ్యులు సూరపల్లి వెంకటేష్ నేత, సభావాత్ రఘునాయక్, కట్ల వనజ భాస్కరాచారి, చిలివేరు రమాదేవి శంకర్, బాల్గురి శివ సాగర్, గునిగంటి రాజు గౌడ్, ఎండి హర్షద్, శిఖిలమెట్ల సాయి, ఎండి సాదక్ ఖురేషి, బంధుమిత్రులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని రైతు ఆవేదన

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త,

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో యూరియా యాప్ రద్దు చేయాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు యాప్ లో బుక్ చేసుకోవాలని అంటున్నారు, నాకు చదువురాదు ఎలా బుక్ చేసుకోవాలి. మాకు యూరియా ఇవ్వకుండా ఒక్క యూరియా బస్తా బయటకు పోయినా ఆత్మహత్య చేసుకుంటానని రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ గేటు వద్ద నిరసన తెలిపారు.

## విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:

మారుమూల గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ నాణ్యమైన విద్యను బోధిస్తూ గ్రామీణ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల పనితీరు అభినందనీయం అని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ అనుముల, పెద్దవూర, తిరుమలగిరి సాగర్ మరియు నిడమానూరు మండలాల శాఖల ఆధ్వర్యంలో హాలియా పట్టణం లో నూతనంగా ఎన్నికైన హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ని మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ ను ఆత్మీయంగా ఘనంగా సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో సృజనాత్మకత జోడించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి హాజరైనారు. ఓ తరి రాము, చల్మారెడ్డిగూడెం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ముడుసు ప్రకాశ్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇరుమాది పాపిరెడ్డి, నారాయణదాసు దుర్గా ప్రసాద్, మొక్క పరుశ్ రామ్ గౌడ్, కున్ రెడ్డి సైదిరెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బాణావత్ సక్రు నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్, నెమలి వెంకటరెడ్డి, దండ వీరారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెనుగొండ సుబ్బారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాంపాటి అరవింద్ కుమార్, మేదరి దేవేందర్, వడ్త్యా నోవా, మారం రవీందర్, కన్మంతరెడ్డి, జైపాల్ రెడ్డి, మేగావత్ లోక్ నాథ్, కుందూరు జానారెడ్డి, కుంచం హరివర్థన్, వివిధ మండలాల రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

## సైన్స్ ద్వారా ఎన్నో కొత్త ఆవిష్కరణలు పెరగాలి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:



దేశంలో సైన్స్ ద్వారా ఎన్నో కొత్త ఆవిష్కరణలు పెరగాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పొదిల. బాల భాస్కర్ అన్నారు హుజూర్ నగర్ పట్టణంలో ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం ఆన్ మొలక్యూలర్ డొకింగ్ ఏ గేటెవే అఫ్ కంప్యూటేషనల్ కెమిస్ట్రీ అనే అంశంపై ఒకరోజు జాతీయ వర్క్ షాప్ నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు అధ్యా పకులు సైన్స్ ప్రగతిలో భాగస్వా ములై కొత్త పరిశోధనలు, ఆవి ష్కరణలను తేవాలని ఆకాంక్షిం చారు. తాను పుట్టి పెరిగిన ప్రాంత ఒక డిగ్రీ కళాశాలలో ముఖ్యఅతిథిగా రావడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. ప్రభు త్వ కళాశాలలో చదువుతున్న ప్రతి పేద విద్యార్థికి తన వంతు సహాయం గా కళాశాల అభివృ ద్ధి కి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రామా రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో పరిశోధన, పరిశీల న ఆవిష్కరణల పట్ల అవగాహ న పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి, రిసోర్స్ పర్సన్ డైరెక్టర్ క్యూ స్టాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, డాక్టర్ యు. పురుషో త్తం, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ మహా రాష్ట్ర ల కు చెందిన రీసెర్చ్ స్కా ర్స్ ప్రొఫెసర్స్, లెక్చరర్స్, పీజీ విద్యార్థులు పకళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. సునం ద, కార్యక్రమ కన్వీనర్ ఎస్.ప్రియాం క కళాశాల అధ్యాపకులు బి. శ్రీనివాస్, డాక్టర్ నాగేష్ ఎస్. బాల రాజు, బి నాగార్జున, వి.లక్ష్మీనారాయణ, డాక్టర్ జే.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,క్రాంతి కుమార్ ,ని ఖిల్ వర్మ ,శ్రీకాంత్, ఏ.మాలతి, ఆర్. మట్టయ్య, ఆర్ ప్రవీణ్ కుమార్, ఆర్.యోగే శ్వర్ ఏ.వెంకన్న, రాధా స్రవంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం

### మూతపడిన కంపెనీలు, మెడికల్ షాపులపై ప్రత్యేక తనిఖీలు కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జిల్లాలో డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. డ్రగ్స్ నిర్మూలనను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి స్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో నిర్వహించిన యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ తో కలిసి పాల్గొని డ్రగ్స్ నియంత్రణపై అధికారులతో సమీక్షించారు. కేసులపై సమగ్ర సమీ క్షగత రెండు నెలల్లో నమోదు అయిన డ్రగ్స్ కేసులు, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కేసుల దర్యాప్తు వేగవంతం చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా ఛేదించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలు, చిన్న కంపెనీలను ప్రత్యేకంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. మూతపడిన కంపెనీలను డ్రగ్స్ తయారీ, నిల్వ, సరఫరా కేంద్రాలుగా ఉపయోగించే అవకాశాలు ఉన్నందున వాటిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మెడికల్ షాపుల్లో నిషేధిత మత్తు పదార్థాల విక్రయాన్ని అరికట్టేందుకు డ్రగ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే మెడికల్ షాపులపై లైసెన్సు రద్దుతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో యువతను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా మున్సిపాలిటీలలో కొత్తగా ఏర్పడిన పాలక వర్గాలు, వార్డ్ మెంబర్లు తమ పరిధిలో డ్రగ్స్ వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్, రెవెన్యూ, వైద్య, విద్యా శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చేందుకు ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి మనోహర్ పాల్గొన్నారు.

## మోత్కూర్‌ను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం

### చైర్‌పర్సన్ గడ్డం స్వప్న



**మోత్కూర్, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో అన్ని మోత్కూర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే మా ధ్యేయం, అని మోత్కూర్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న అన్నారు. శుక్రవారం ప్రభాతవార్తకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలు వెల్లడించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటామని, పారదర్శక పాలనతో వారి నమ్మకాన్ని కాపాడుకుంటామని తెలిపారు. పారదర్శకతకు ప్రాధాన్యం; ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మా మొదటి బాధ్యత అని చైర్‌పర్సన్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రత్యక్ష పర్యటనలు నిర్వహించి, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటామని చెప్పారు. సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, పాలనలో పారదర్శకతను పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.త్రాగునీటికి శాశ్వత పరిష్కారం; ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా పటిష్టమైన నీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా వ్యవస్థను ఆధునికీకరించి, అమృత్ 2.0 పథకం కింద ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి; పారిశుధ్యం లేకుంటే ఆరోగ్యం లేదు అనే నినాదంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. చెత్తను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, దాని నుంచి సేంద్రియ ఎరువు తయారు చేసే యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపు కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.అభివృద్ధికి అందరి భాగస్వామ్యం; మోత్కూర్ అభివృద్ధి అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు కూడా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులేనని, వారి సూచనలు స్వాగతిస్తామని తెలిపారు. అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా సాగాలనే ఉద్దేశంతో అందరి సమ్మతితో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. వసతుల విస్తరణపై హామీ; మున్సిపాలిటీ పరిధిలో వసతుల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా వైకుంఠధామంలో అవసరమైన సౌకర్యాలు కల్పించి, పరిసరాలను శుభ్రంగా, ఆకర్షణీయంగా మార్చేందుకు సుందరీకరణ పనులు చేపడతామని చెప్పారు. అక్కడికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మున్సిపాలిటీలో విలీనం అయిన గ్రామాల్లో రహదారుల మరమ్మతులు, కొత్త సీసీ రోడ్ల నిర్మాణం, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు సమకూరేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ వెంకన్న సన్మానం

మోత్కూర్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త;



మోత్కూర్ పట్టణంలో కొత్తగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న ను ఆర్యవైశ్య సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్ళపల్లి సోమయ్య మాట్లాడుతూ, వెంకన్న వైస్ చైర్మన్ కావడం మొత్తం ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణమని అన్నారు.వెంకన్న ఎన్నో కష్టాలు అనుభవించి, సమాజ సేవా కార్యక్రమాల ద్వారా ఈ స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఒకటో వార్డు నుంచి గెలుపొంది, వైస్ చైర్మన్ పదవి చేపట్టడం అభినందనీయమని తెలిపారు. ప్రజల కష్టాలు తెలిసిన వెంకన్న భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ వర్తక సంఘం అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సోమ సంతోష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గుండా రాములు, పట్టణ కోశాధికారి బుక్క విశ్వనాథం, వీరవెల్లి ప్రవీణ్ కుమార్, బుస్స రవి, సోమ నర్సయ్య, బండారు ప్రసాద్,మిట్టపల్లి నాగేష్,మాశెట్టి వెంకన్న , అనంతుల వెంకటేశ్వర్లు, మురారిశెట్టి శ్రీధర్, గుజ్జ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే జెడ్పీటిసి. ఎంపీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ కృష్ణవేణి

ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త.

యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి నీలం పద్మ అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీత రావు గారి ఆదేశాల మేరకు నెలవారి జిల్లా రివ్యూ మీటింగ్ కు జిల్లా ఇన్చార్జ్ అల్లురి కృష్ణవేణి రావడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ గారు మాట్లాడుతూ మొన్న జరిగిన మున్సిపాలిటీ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ లను.కౌన్సిలర్లను పెద్ద ఎత్తున గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినారని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే జడ్పీటిసి. ఎంపిటిసి. ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా మహిళా కాంగ్రెస్ పాత్ర చాలా పెద్దదని అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ పథకాలను చేరవేయాలని దిశా నిర్దేశం చేశారు. మహిళా కమిటీలన్నీ త్వరలో పూర్తి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు రేవంతన్న ప్రభుత్వంలో ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని, బిజెపి. బిఆర్ఎస్, అరాచకాలను తిప్పి కొట్టాలని నీలం పద్మ అన్నారు.అలాగే ఇందిరా ప్రియదర్శిని సానిటరీని బాలికలకు మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షురాలు సుధారాణి. మండల పార్టీ అధ్యక్షురాలు డి.నవ్య.మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద. భువనగిరి పట్టణ అధ్యక్షురాలు కవిత.మమత భ్రమరాంబ .వెంకటమ్మ.అనిత.స్థానిక వార్డ్ మెంబర్లు నోములు రజిత, రంగ సంధ్య, సభ్యులు ఇంద్రజ,ఉమా,కావ్య మొదలగువారు పాల్గొన్నారు.



# శేషవాహనంపై విహరించిన స్వామి అమ్మవార్లు

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం లో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మో త్సవాలు భక్తి, శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల భాగంగా ఈరోజు ఉదయం స్వామి అమ్మవార్లు మత్స్యావతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి సాయంకాలం శేష వాహనంపై స్వామి అమ్మవారితో సహా విహరించి భక్తులకు ఆధ్యాత్మి కానందాన్ని పంచారు. ప్రత్యేక పుష్పాలతో, దివ్యాభరణా లతో అలంకరిం చిన స్వామివారి మత్స్యావతార రూపం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. తెల్లవారుజామునే ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సుప్రభాత సేవ అనంతరం అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మత్స్యావతార అలంకారంలో స్వామివారి







దర్శనం ప్రారంభమైంది. మత్స్యావతారం విష్ణుమూర్తి దశావతారాల్లో మొదటిది కాగా, సృష్టి రక్షణకు సంకేతంగా భావించబడు తుంది. ఈ సందర్భంలో అర్చకులు ఆ అవతార మహిమను భక్తులకు వివరించారు. సాయంత్రం బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా శేషవాహన సేవ నిర్వహించారు. ఆదిశేషునిపై స్వామి అమ్మవార్లు ఆలయ వీధుల్లో విహరించనుండగా, ఈ దృశ్యాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలివచారు. శేషవాహనం వైష్ణవ సంప్రదాయంలో అత్యంత పవిత్రంగా పరిగణించబడుతుంది. శేషుని ఆధారంగా విశ్వాన్ని ధరిస్తున్న శ్రీమహావిష్ణువు తత్వాన్ని ప్రతిబింబించే ఈ వాహన సేవ భక్తుల్లో విశేష ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగిస్తుంది. ఆలయ పరిసర ప్రాంతాలు విద్యుత్ దీపాలం కరణలతో ప్రకాశిస్తూ ఆధ్యాత్మిక కాంతిని వెదజల్లుతున్నాయి. మంగళవాయిద్యాలు, భక్తి గీతాలు, జై శ్రీలక్ష్మీనరసింహ నినాదాలతో యాదాద్రి గిరి మారుమోగింది. స్థానిక వ్యాపారులు, సేవాసంస్థలు భక్తులకు సహాయం అందిస్తూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో భాగస్వాములయ్యారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజూ విభిన్న అవతార అలంకారాలు, వాహన సేవలు నిర్వహించబడుతయాని దేవస్థానం అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నందున రవాణా, పార్కింగ్, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. ఉదయం మత్స్యావతార అలంకారం, సాయంత్రం శేషవాహన విహారం ఈరోజు ఉత్సవాలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్ చైర్మన్ నరసింహమూర్తి డిఇఓ దొర్భాల భాస్కర శర్మ ఆలయ ప్రధాన అర్చకులు కాందూరి దూర్ వెంకటాచార్యులు, ఆలయ ఏఈఓ గజ్వేల్ రఘు, సురేంద్ర ఆచార్యులు, సీతారామాచార్యులు నటరాజు, రుత్వికులు పారాయనదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్లపై సంచరించే జంతువుల నియంత్రణకు సమగ్ర చర్యలు



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:జిల్లాలో రోడ్లపై సంచరించి ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్న ఆవులు, కుక్కలు , ఇతర జంతువుల నియంత్రణకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో వీధుల్లో తిరుగుతున్న జంతువులను ప్రత్యేకంగా గుర్తించి, వాటిని నిర్దిష్ట షెల్టర్లకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన షెల్టర్లను ఏర్పాటు చేసి, జంతువులకు సురక్షి త వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు. అదే విధంగా, వీధుల్లో సంచరించే జంతువులకు స్టెరిలైజేషన్ (నిర్జనీకరణ) కార్యక్రమాలు చేపట్టి వాటి సంఖ్యను నియంత్రించాలన్నారు. జంతువుల సంచారం కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరమని స్పష్టం చేశారు. జిల్లాలోని స్థానిక సంస్థలు, వెటర్నరీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జంతువుల నియంత్రణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల భద్రత, జంతువుల సంరక్షణ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వెటర్నరీ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చేనేత కళాకారులకు ప్రతిష్టాత్మక అవార్డు అవకాశం

**యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

చేనేత రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన కళాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు-2026 కోసం అర్హులైన చేనేత కళాకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత , జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ. శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 7న నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేస్తుందని పేర్కొన్నారు. సంప్రదాయ చేనేత కళను పరిరక్షి స్తూ, నూతన డిజైన్లను సృష్టిస్తున్న కళాకారులకు ఈ అవార్డు ఒక గుర్తింపుగా నిలుస్తుందని వివరించారు. నేత విభాగంలో దరఖాస్తు చేసుకునే కళాకారులు డిసెంబర్ 31, 2025 నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి. చేనేత రంగంలో కనీసం 10 సంవత్సరాల అనుభవం తప్పనిసరి. డిజైనింగ్ విభాగంలో దరఖాస్తుదారులు 25 సంవత్సరాలు పూర్తి చేసి, కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి

# వైభవంగా రథోత్సవం

**.ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**

**...బీబీనగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రహీంఖాన్ గూడలో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం చక్రవరి స్నానంతో ముగిశాయి. ఈ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున విశేష పూలతో అలంకరించిన రథంలో దేవతా మూర్తులను ప్రతిష్టించి మేళ తాళాలతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఏపీఎల్ (అన్నవరం ప్రీమియర్ లీగ్ ) క్రికెట్ టోర్నీ, వాలీ బాల్ టోర్నీ విజేతలకు గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవ్వ శృతి అరవింద్, ఉప సర్పంచ్ ప్రభాకర్, ఆలయ కమిటీ



చైర్మెన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్, మాజీ జడ్పీటీ సీ సభ్యురాలు గోలి ప్రణీత, పింగళ్ రెడ్డి, శ్యామ్ గౌడ్, శ్రీనివాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, సత్తి రెడ్డి, సత్యనారాయణ, వెంకటేష్ , నరహరి, కుమార్, బాల్ రాజ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# చెంతనే చెక్‌డ్యామ్ ఉన్నా తీరని రైతుల గోడు

**ముందుగానే ఎండిపోయిన చెక్‌డ్యామ్పడిపోయిన భూగర్భ జలాలు, అడుగంటిన బోర్లువాడిపోతున్న పంట పొలాలునీటిని విడుదల చేసి ఆదుకోవాలంటున్న రైతులు**

**మోత్కూర్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త;**

మోత్కూర్ మండలంలోని బిక్కెరి వాగుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న మోత్కూర్, కొండగడప, సదర్శాపురం రైతులు ఎండిన పంట పొలాలను చూస్తూ కన్నీరు మున్నీరవుతున్నారు. గంధమల్ల చెరువు నుండి నీటిని విడుదల చేస్తే గాని పంటలు చేతికి అందని పరిస్థితిలు నెలకొన్నాయి. బికేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌లు పంట పొలాలకు సమృద్ధిగా నీరు అందిస్తాయని ఆశించిన రైతులకు ఆ నిర్మాణాలు నేడు నీరు లేక వెలవెలబోతున్నాయి. సదర్ షాపూర్ గ్రామంలో శాస్త్రీయత లోపించిన నిర్మాణమో లేక పర్యవేక్షణ కరువైన నాణ్యత లోపమో కానీ, చెక్‌డ్యామ్ క్రింది భాగం నుండి నీరు లీక్ అయిపోతుండటంతో డ్యామ్‌లో చుక్క నీరు లేకుండా పోయింది. దీని ప్రభావం నేరుగా భూగర్భ జలాలపై పడింది. ఎండాకాలం ఛాయలు కూడా రాకముందే భూగర్భ జలాలు అడుగంటడంతో వాగులో ఉన్న బోర్లు నీరు అందించలేక వట్టిపోయాయి. వందల ఎకరాల్లో పచ్చగా కళకళలాడాల్సిన వరి పొలాలు నేడు నీరు లేక నెర్రెలు పట్టే పరిస్థితులు తలెత్తాయి. బిక్కేరు పరివాహక ప్రాంతంలో వరి సాగును నమ్ముకున్న రైతులు చేతికి వచ్చిన పంట కళ్ల ముందే ఎండిపోతుంటే తట్టుకోలేకపోతున్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు ఈ సమయంలో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత ఏడాది గంధమల్ల చెరువు నుండి నీటిని విడుదల చేసి బికేరు వాగును జీవకళతో నింపినట్లుగానే ఈ ఏడాది కూడా తక్షణమే నీటిని విడుదల చేయాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు. నీటి విడుదల జరిగినప్పుడే భూగర్భ జలాలు రీచార్జ్ అయి ఎండిపోయిన బోర్లు మళ్లీ పోసే అవకాశం ఉంటుంది. ప్రజాప్రతినిధులు, పాలకులు కేవలం నిర్మాణాలతో సరిపెట్టుకోకుండా ఆ నిర్మాణాలు ఆశించిన ఫలితాన్ని ఇస్తున్నాయా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్నదాతల ఆక్రందనలను ఆలకించాల్సిన బాధ్యత





వారిపై ఉంది. రైతుల ఆవేదన: ఈ సందర్భంగా రైతులు దొండ సోమయ్య, దొండ నరసయ్య, దొండ యాదయ్య, తీగల రామచంద్ర తదితరులు తమ ఎండిపోయిన బోర్లను చూపిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. వేల రూపాయల అప్పులు తెచ్చి వరి సాగు చేశాం. వరిచేలు పొట్ట దశలో ఉన్నాయి. సక్రమంగా నీరు అందిస్తేనే చేతికి అందుతాయి. చెక్‌డ్యామ్ ఉంటే నీళ్లు ఉంటాయని నమ్మాం, కానీ లోపల లీకేజీల వల్ల చుక్క నీరు నిలవడం లేదు. ఎండాకాలం రాకముందే మా బతుకులు ఎండిపోతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి పరిస్థితి దారుణంగా ఉంది. అధికారులు దయతలచి గంధమల్ల చెరువు నీటిని విడుదల చేస్తేనే మా పంటలు దక్కుతాయని వారు తమ గోడును వెళ్లబోసుకున్నారు.